www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -166 మంగళవారం16 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇవ్వలేం

**చట్టంలోని కీలక ప్రొవిజన్ ను నిలిపివేస్తూ ఆదేశాలు**

**మొత్తంగా చట్టంపై స్టే ఇవ్వాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన కోర్టు**

**వక్ఫ్ బోర్డులో ముస్లింలే మెజారిటీ సంఖ్యలో ఉండాలని వ్యాఖ్య**




వక్ఫ్ (సవరణ) చట్టం-2025 పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ రోజు కీలక తీర్పు వెలువరించింది. ఈ చట్టంలోని ముఖ్యమైన ప్రొవిజన్ ను నిలిపివేసింది. అయితే, మొత్తంగా చట్టంపై స్టే విధించాలంటూ పిటిషన్ దారులు చేసిన అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది. వక్ఫ్ చట్టానికి చేసిన సవరణలో భాగంగా 'కనీసం ఐదేళ్లు ఇస్లాంను అనుసరించిన వ్యక్తి మాత్రమే ఆస్తిని వక్ఫ్ చేయడానికి అవకాశం ఉంటుంది' **మిగతా 2లో...**

## భారత్‌కు అండగా రష్యా

### అమెరికా వార్నింగ్‌లు బేఖాతరు..

- భారత వస్తువులపై అమెరికా భారీ సుంకాలు
- రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆగ్రహం
- భారత్‌కు అండగా నిలిచిన రష్యా
- తమ మైత్రిని ఎవరూ విడదీయలేరన్న మాస్కో
- అమెరికా ఒత్తిళ్లను పట్టించుకోని భారత్



2లో.

# టెండర్లు పిలవండి

**వీధి దీపాల నిర్వహణ - పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం**

**సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన**

**ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు**

**అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం**



**హైదరాబాద్,సెప్టెంబరు15ప్రజావినికిడి**

వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్‌ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశం చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి,**మిగతా 2లో...**




## సాంకేతికతతో పాటే నియంత్రణ పరుగెత్తాలి

**కృత్రిమ మేధపై కేంద్రం నిర్మల సీతారామన్**

**ఆవిష్కరణలను అడ్డుకోని రీతిలో నిబంధనలు ఉండాలని స్పష్టీకరణ**

**ఏఐలో భారత్ నాయకత్వ పాత్ర పోషించడమే లక్ష్యమన్న కేంద్ర మంత్రి**

**ఉద్యోగాలపై ఏఐ ప్రభావాన్ని జాగ్రత్తగా అంచనా వేయాలని సూచన**

**నీతి ఆయోగ్ నివేదిక విడుదల కార్యక్రమంలో మంత్రి కీలక వ్యాఖ్యలు**

కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ) సాంకేతికత ఒక స్ప్రింటర్ వలె వేగంగా పరుగెడుతోందని, దానికి అనుగుణంగా నియంత్రణ వ్యవస్థ కూడా అంతే వేగంతో కదలాల్సి ఉంటుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూనే నైతిక విలువలను విస్మరించకుండా**మిగతా 2లో...**




## కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహం

**ఫీజు రియంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన**

**సిఎం రేవంత్‌తో భట్టి, శ్రీదర్ బాబుల సమీక్ష**



**హైదరాబాద్,సెప్టెంబరు15ప్రజావినికిడి**

ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. కాలేజీల బంద్‌తో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఐటి మంత్రి శ్రీధర్ బాబులు సిఎం రేవంత్‌తో చర్చించారు**మిగతా 2లో...**

## సిఎం రేవంత్‌తో యూస్ కాన్సూల్ జనరల్ విలయమ్స్ భేటీ



**హైదరాబాద్,సెప్టెంబరు15ప్రజావినికిడి** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యూఎస్ కాన్సులేట్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, తదితర అంశాలను వీరు చర్చించారు. ఇఈవలే విలియమ్స్ హైదరాబాద్ కాన్సూల్జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు. **మిగతా 2లో...**

## కాంగ్రెస్ వచ్చాక హైదరాబాద్ అనాథ అయిపోయింది

**జూబ్లీహిల్స్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్**

**గొడవలు సహజం.. బజారున పడొద్దు: కేటీఆర్**

**విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్న కేటీఆర్**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం**

**హైదరాబాద్ అనాథ అయిపోయిందంటూ ఆవేదన**

**వర్షాలకు ముగ్గురు చనిపోయినా మంత్రులు పట్టించుకోలేదని విమర్శ**




**హైదరాబాద్,సెప్టెంబరు15ప్రజావినికిడి**

"ఒక ఇంట్లో ఉన్నప్పుడు చిన్నచిన్న గొడవలు సహజం. వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలి కానీ, బజారున పడి కొట్లాడుకోవద్దు. కలిసికట్టుగా పనిచేయాలి" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరం అనాథగా మారిందని, నగరాన్ని పట్టించుకునే నాథుడే కరవయ్యాడని తీవ్రంగా ధ్వజమెత్తారు. వర్షాలకు నగరంలో ముగ్గురు యువకులు కొట్టుకుపోయి మరణిస్తే వారిని పరామర్శించేందుకు ఒక్క మంత్రి కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం ముగ్గురు మంత్రులను నియమించిన ప్రభుత్వం,**మిగతా 2లో...**

## అక్రిడేషన్ కార్డులపై విధివిధానాలు రూపొందించాలి

**అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు -అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశం**



**హైదరాబాద్,సెప్టెంబరు15ప్రజావినికిడి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐ???పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్‌ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ- తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటు-ందని, ఇందుకోసం హై పవర్ కమిటీ-ని కూడా పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు.**మిగతా 2లో...**

# సాంకేతికతతో పాటే నియంత్రణ పరుగెత్తాలి

(మొదటి పేజీ తరువాయి)
బాధ్యతాయుతమైన వినియోగాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.సోమవారం ఢిల్లీలో నీతి ఆయోగ్ రూపొందించిన "వికసిత భారత్ కోసం ఏఐ: ఆర్థిక వృద్ధికి అవకాశాలు" అనే నివేదికను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కృత్రిమ మేధ నిరంతరం అభివృద్ధి చెందుతున్న సాంకేతికత అని, దాని విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సాంకేతికతను పూర్తిగా తుడిచిపెట్టేలా నియంత్రణ ఉండకూడదు. బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించేందుకే మాకు నిబంధనలు అవసరం" అని ఆమె వివరించారు.ఏఐ రంగంలో ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా వెళ్లడమే కాకుండా ఈ సాంకేతికత వినియోగంలో భారత్ నాయకత్వ పాత్ర పోషించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ దిశగా నాస్కామ్ వంటి భాగస్వామ్య పక్షాలతో ప్రభుత్వం నిరంతరం చర్చిస్తోందని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, పట్టణ మౌలిక సదుపాయాల వంటి రంగాల్లో ప్రత్యేక ఏఐ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తుచేశారు. మెరుగైన నగరాలు, జీవన ప్రమాణాల కోసం ఏఐ పరిష్కారాలను అందించాలని ఆమె ఆకాంక్షించారు.అదే సమయంలో ఏఐ వల్ల ఎదురయ్యే సవాళ్ల పట్ల కూడా మంత్రి హెచ్చరించారు. ముఖ్యంగా ఉద్యోగాలపై దాని ప్రభావాన్ని జాగ్రత్తగా గమనించాలని, దేశ జనాభా ప్రయోజనానికి ఎలాంటి నష్టం కలగకుండా చూసుకోవాలని అన్నారు. వివిధ ఏఐ అప్లికేషన్లను పరీక్షించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఒక ప్రత్యేక శాండ్‌బాక్స్‌ను అభివృద్ధి చేస్తోందని ఆమె వెల్లడించారు. వికసిత భారత్ లక్ష్య సాధనలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని, అయితే ఆ ప్రయాణం బాధ్యతాయుతంగా సాగాలని ఆమె పునరుద్ఘాటించారు.

## కాంగ్రెస్ వచ్చాక హైదరాబాద్

# అనాథ అయిపోయింది

(మొదటి పేజీ తరువాయి)
వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. తాము 36 ఫ్లైఓవర్లు నిర్మిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం రోడ్ల మీద గుంతలు కూడా పూడ్చలేని దుస్థితిలో ఉందని విమర్శించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని, నేరాల రేటు 41 శాతం పెరిగిందని ఆరోపించారు. చందానగర్‌లో పట్టపగలే ఒక నగల దుకాణంలో దోపిడీ జరగడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తాము కొనసాగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు లేవని చెప్పి దాన్ని మూసివేసిందని కేటీఆర్ మండిపడ్డారు.ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటనతో 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందన్నారు. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గన్‌మన్ ఒక లారీ యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకున్నాడని, గన్‌మనే ఇలా చేస్తే ఇక ఎమ్మెల్యే ఎంత అవినీతికి పాల్పడి ఉంటారో అర్థం చేసుకోవచ్చని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో లక్ష మందికి ఇంటి పట్టాలు ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వేల ఇళ్లను కూలగొట్టిందని, ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని కేటీఆర్ నిలదీశారు. ఉపఎన్నికల తర్వాత ఇప్పుడు తిరుగుతున్న మంత్రులెవరూ కనిపించరని, ప్రజల కష్టాల కోసం పోరాడేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.

# భారత్‌కు అండగా రష్యా

(మొదటి పేజీ తరువాయి)
భారత వస్తువులపై అమెరికా భారీగా సుంకాలు విధిస్తూ ఒత్తిడి పెంచుతున్న కీలక తరుణంలో, రష్యా తన మిత్రదేశమైన భారత్‌కు అండగా నిలిచింది. ఇరు దేశాల మధ్య ఉన్న బంధం అత్యంత దృఢమైనదని, దానిని బలహీనపరిచే ఏ ప్రయత్నమైనా విఫలమవుతుందని మాస్కో స్పష్టం చేసింది. బయటి శక్తుల ఒత్తిళ్లకు, హెచ్చరికలకు భారత్ తలొగ్గకుండా సహకారాన్ని కొనసాగించడంపై రష్యా విదేశాంగ శాఖ ప్రశంసలు కురిపించింది.ఓ రష్యన్ అధికారి 'ఆర్టీ' వార్తా సంస్థతో మాట్లాడుతూ, మాస్కోతో సంబంధాల విషయంలో భారత్ ఎటువంటి సంకోచం లేకుండా నిబద్ధతతో ముందుకు సాగుతోందని కొనియాడారు. ఇరు దేశాల భాగస్వామ్యం స్థిరత్వం, విశ్వాసం పునాదులపై నిర్మితమైందని, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు.భారత ఉత్పత్తులపై అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం 25 శాతం సుంకాలు విధించింది. దీనికి అదనంగా, రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లకు సంబంధించిన దిగుమతులపై మరో 25 శాతం పన్ను వేసింది. దీంతో అమెరికా మార్కెట్లోకి ప్రవేశించే భారత ఎగుమతులపై మొత్తం 50 శాతం సుంకం పడుతోంది. ఇది ప్రపంచంలోనే అత్యధికం కావడం గమనార్హం. రష్యా నుంచి చమురు కొనడం ద్వారా ఉక్రెయిన్ విషయంలో మాస్కో చర్యలకు భారత్ సహకరిస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆరోపిస్తున్నారు.అమెరికా చర్యలను భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇవి అన్యాయమైనవని పేర్కొంది. అమెరికా, యూరప్ దేశాలు కూడా రష్యా నుంచి పెద్ద మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నాయని న్యూఢిల్లీ గుర్తు చేసింది. ఈ ఒత్తిళ్లు పెరుగుతున్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సుకు హాజరయ్యారు. చైనా, రష్యా నేతలతో కలిసి ఆయన ఈ వేదికపై కనిపించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.రక్షణ ఉత్పత్తులు, అంతరిక్ష పరిశోధన, అణు ఇంధనం, సంయుక్త ఆయిల్ ప్రాజెక్టులు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య బలమైన సహకారం ఉందని రష్యా నొక్కి చెప్పింది. ఈ బంధం జాతీయ ప్రయోజనాల ఆధారంగా రూపుదిద్దుకుందని, బయటి శక్తుల ఆదేశాలతో కాదని స్పష్టం చేసింది. మరోవైపు, భారత్‌తో వాణిజ్య చర్చల్లో పురోగతిని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొనడం గమనార్హం.

# వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇవ్వలేం

(మొదటి పేజీ తరువాయి)
అనే ప్రొవిజన్ ను కేంద్రం ఈ చట్టంలో చేర్చింది.ఈ ప్రొవిజన్ పై సుప్రీం కోర్టు తాజాగా స్పందిస్తూ.. ఒక వ్యక్తి ఇస్లాంను అనుసరిస్తున్నట్లు నిర్ణయించేలా నిబంధనలు తయారుచేసే వరకు దీనిని నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. కాగా, ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ (సవరణ) చట్టం-2025ను పూర్తిగా నిలిపివేయాలని దాదాపు 100కు పైగా పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలైన విషయం తెలిసిందే.వక్ఫ సవరణ చట్టంలో కొన్ని సెక్షన్లకు కొంత రక్షణ అవసరమని కోర్టు వ్యాఖ్యానించింది. వక్ఫ బోర్డులో ముస్లిం సభ్యుల సంఖ్య కచ్చితంగా మెజార్టీలో ఉండాలని పేర్కొంది. బోర్డ్ లేదా కౌన్సిల్ సీఈవోగా ముస్లిం సభ్యుడే ఉండాలని, మొత్తం సభ్యులలో ముస్లిమేతరుల సంఖ్య ముగ్గురు లేదా నలుగురికి పరిమితం చేయాలని సుప్రీంకోర్టు చెప్పింది.

# కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)ఈ క్రమంలో తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి కీలకంగా చర్చించారు. ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్‌ను తిరిగి పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రిపోర్ట్‌లో అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని లాభాల కోసం వినియోగించు కున్నట్లు- స్పష్టంగా తేలినట్టు- తెలుస్తోంది. విద్యార్థి సంఘాలు కూడా ఈ రిపోర్ట్‌ను వెంటనే బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కాలేజీలు విద్యా ప్రమాణాలను విస్మరించి బకాయిల చెల్లింపుల పేరుతో ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయంటూ విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. నకిలీ సిబ్బందిని చూపించి అనుమతులు పొందడం, సౌకర్యాలు కల్పించకుండా కోట్లు-దాచుకోవడం, తనిఖీలు తూతూమంత్రంగానే జరగడం వంటి అంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. అంతేకాకుండా, కోట్ల రూపాయల నిధులు కాలేజీ యాజమాన్యాల మధ్య చేతులు మారుతున్నాయంటూ ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ రిపోర్ట్‌ను సమగ్రంగా పరిశీలిం చేందుకు సిద్ధమవుతోంది. అవసరమైతే అక్రమాలకు పాల్పడిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవచ్చని సంకేతాలు ఇస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల చర్చలు ఈసారి ఎటువంటి నిర్ణయానికి దారితీస్తాయో విద్యార్థులు, కాలేజీలు, తల్లిదండ్రులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# టెండర్లు పిలవండి



సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు- అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి -టె-ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ- వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు-, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు-ందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# రాష్ట్రానికి సరపడా యూరియా కేటాయించండి

## కేంద్ర కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాకు తుమ్మల వినతి



**హైదరాబాద్,సెప్టెంబరు15ప్రజావినికిడి** రాష్ట్ర అవసరాలకు సరిపడా యూరియా వీలైనంత త్వరగా కేటాయించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీ లో కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాని కలిసి కోరినట్లు వెల్లడించారు. దేశీయ యూరియా ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేని నేపథ్యంలో విదేశాల నుండి దిగుమతియ్యే యూరియాలో రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని కార్యదర్శి తెలిపారు. తెలంగాణ రైతుల అవసరాలకు సరిపడా యూరియాను వీలైనంత త్వరగా కేటాయించి, పంపిణీ అయ్యేలా చూడాలని ఢిల్లీలోని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా తెలంగాణ రైతులకు సరిపడా యూరియాను ఈ పది రోజుల్లో సరఫరా చేయాలని, వివిధ కారణాలతో యూరియా దిగుమతి ఆశించిన స్థాయిలో లేదని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ప్రస్తుతం రాష్ట్రంలో సాగులో ఉన్న వరి, మొక్కజొన్న, పత్తి వంటి ప్రధాన పంటలకు యూరియా అత్యవసరం. ముఖ్యంగా ఈ పదిహేను రోజులు వ్యవసాయ సీజన్‌లో కీలకమైనవి. ఈ సమయంలో రైతులకు ఎరువులు అందుబాటు-లో లేకపోతే పంటలు తీవ్రంగా దెబ్బతింటాయి. అందువల్ల యూరియా సరఫరా నిరంతరంగా కొనసాగేలా చూడాలని కేంద్రాన్ని కోరాం' అని తెలిపారు. అలాగే అంతకు ముందు నెలల్లో ఏర్పడిన యూరియా లోటు-ను పూడ్చే విధంగా ఈ నెలలో 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరామని చెప్పారు. అలాగే రానున్న 10 రోజుల్లో మరో లక్ష మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాలని కోరగా.. ఈ వారంలో 80 వేల మెట్రిక్ టన్నులను సరఫరా చేస్తామని రజత్ కుమార్ మిశ్రా చెప్పారని అన్నారు.ఓడల ద్వారా 40 వేల మెట్రిక్ టన్నులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి అన్నారు. ఈ కేటాయించిన యూరియా త్వరలోనే రాష్ట్రానికి చేరుకుంటుందని, దీంతో తెలంగాణ రైతుల యూరియా కష్టాలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో, సెప్టెంబర్ మొదటి 15 రోజులలోనే 1,04,000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి సరఫరా చేసినట్లు- అవుతుందని మంత్రి వివరించారు. మిగతా మొత్తం కూడా పంపించడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని మంత్రిగారు అన్నారు. దేశీయ ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేకపోయినా, దిగుమతుల ద్వారా తెలంగాణకు ప్రాధాన్యత ఇస్తామని కేంద్ర కార్యదర్శి హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

## అక్రిడేషన్ కార్డులపై


# విధివిధానాలు రూపొందించాలి

(మొదటి పేజీ తరువాయి)
ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ. జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీ-ని కూడా పునరుద్ధరిస్తున్నట్లు- తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్దరించాలని ప్రెస్ అకాడెమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంటులో ఇంత నిర్లక్ష్యమా?

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల

**హైదరాబాద్,సెప్టెంబరు15ప్రజావినికిడి**



తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలకు గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వమే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తోందని అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో రూ.9 వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నట్లు చెప్పారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వల్ల చాలా నష్టం జరుగుతోందని ఆరోపించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీ విద్యార్థులకు వందశాతం రీయింబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చి.. పాత విధానంలోనూ రీయింబర్స్‌మెంట్ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడు పాత బకాయిలు కూడా చెల్లించాల్సిందేనని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఇంత బాధ్యత లేని ప్రభుత్వాన్ని చూడలేదు. సమస్యలు పరిష్కరించకపోతే.. ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. రాష్ట్రానికి కావాల్సిన యూరియాను ఒక సంవత్సరం ముందు నిల్వ చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే రాష్ట్రంలో యూరియా కొరత తలెత్తింది. కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టకుండా ఎరువులు వచ్చే మార్గంపై దృష్టి పెట్టాలని ఈటల సూచించారు.

## ఫీజురియంబర్స్‌మెంట్లో కమిషన్ల కక్కుర్తి: కవిత

**హైదరాబాద్,సెప్టెంబరు15ప్రజావినికిడి**
ఆడబిడ్డల చదువులను కాంగ్రెస్ కమీషన్ల సర్కారు కాలరాస్తోందని ఎంఎల్సి కవిత మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం ఎగవేస్తుందని దుయ్యబట్టారు. సోమవారం ఆమె ట్వీట్ చేశారు. 20 శాతం కమీషన్లు ఇస్తేనే రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇస్తామని ప్రభుత్వంలోని కొందరు డిమాండ్ చేస్తున్నారని... దీంతో కాలేజీల యాజమాన్యాలు ఆవేదన చెందుతున్నాయని ఆరోపణలు చేశారు. కమీషన్ల కోసమే బకాయిలు ఏళ్లకేళ్లుగా పెండింగ్ లో పెట్టారని, ఇప్పటికే కాలేజీలు నడపలేక యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయాయని వివరించారు. కాలేజీలు మూతపడితే చదువుకు ఆడబిడ్డలు దూరం కానున్నారని ఆవేదని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని గప్పాలు కొట్టి ఆడబిడ్డలను చదువులకు దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# రైతుల భూములు పోకుండా అడ్డుకుంటాం

## ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పుపై హరీష్ రావు

**హైదరాబాద్,సెప్టెంబరు15ప్రజావినికిడి** కాంగ్రెస్ ప్రభుత్వం రీజినల్ రింగ్‌రోడ్డు కోసం అలైన్‌మెంట్‌ను ఇష్టారీతిన మారుస్తోందని, రైతులు తమ భూములు కోల్పోకుండా నిలదీస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ రైతులు హరీశ్‌రావును కలిశారు. ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. అలైన్‌మెంట్ మార్చి పేద రైతుల పొట్ట కొట్టడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ అనాలోచిత చర్యల వల్ల రైతులు భూములు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. సీఎం సొంత భూములకు మేలు కలిగేలా అలైన్‌మెంట్ మార్చడం దుర్మార్గం. రైతుల ఆవేదన సీఎం రేవంత్‌రెడ్డికి అర్థం కావడం లేదా? అలైన్‌మెంట్ మార్పుతో కేంద్రం ఆర్ఆర్ఆర్‌ను తిరస్కరించే పరిస్థితి ఉంది. సమస్యను పరిష్కరించే వరకు భారత రాష్ట్ర సమితి పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు.

----------

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం16 సెప్టెంబర్ 2025

# కందివనంలో అర్హత ఉన్నా వికలాంగులకు దక్కని ఇందిరమ్మ ఇల్లు..:ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

**కందివనం, మొగిలిగిద్దలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..**

**నేరుగా లబ్ధిదారుల గ్రామానికి వెళ్లి స్థానిక నాయకుల చేతులమీదుగా చెక్కులు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**కందివనం మొగిలిగిద్ద గ్రామాలలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఫరుక్ నగర్ మండలం కందివనం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు రాని అర్హులైన వికలాంగుల కోరిక మేరకు వారి గృహాలలో పర్యటించారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో అభాగ్యులకు అలాగే వికలాంగులకు కూడా ఇండ్లు ఇయ్యలేకపోయారని అర్హత ఉన్న కూడా ఇల్లు ఇవ్వకుండా రాజకీయ కక్షకు పాల్పడుతున్నారని ఇకమీదటైనా వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇండ్లను ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి,అదేవిదంగా కందివనం గ్రామానికి చెందిన వడ్డే పాండు అదేవిధంగా మొగలిగిద్ద గ్రామానికి చెందిన రాగపురం ప్రశాంత్ లకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల గ్రామానికి వెళ్లి స్థానిక నాయకుల చేతుల మీదుగా



అందజేశారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, కందివనం గ్రామంలో దూస మల్లేష్ చిన్న కుమారుడు ప్రమాదవాశ్యత్తు ఇటీవలి కాలంలో చెరువులో పడి మృతి చెందిన కారణంగా వారి ఇంటికి వెల్లి దూస మల్లేష్ కు మనోద్దైర్యం కల్పించారు. అలాగే గ్రామానికి 105 ఏండ్ల పిడికిరాల బాలమ్మను కలిసి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. అలాగే మొగిలిగిద్ద గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ అంజయ్య వాళ్ళ అక్క సత్యమ్మ ఇటీవల కాలంలో మరణించిన కారణంగా వారి నివాసనికి వెళ్లి అంజయ్యకు మనోద్దైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు జడ్పిటిసి తనయుడు రామకృష్ణ,మొగిలిగిద్ద మాజీ ఎంపిటిసి రాధాకృష్ణ,కందివనం మాజీ సర్పంచులు శివ జ్యోతి, అమృనాయక్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లికట్ట శేరి శ్రీనివాస్ రెడ్డి,కంది వనం గ్రామ కమిటీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్,కంటెస్టెంట్ సర్పంచ్ శివ శంకర్, నాయకులు గోపాల్ గౌడ్, ఆంజనేయులు,వెంకట్ రెడ్డి,కుర్వ పెంటయ్య, గుట్ట రాజు,అన్వారీ రాజు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడతా..

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**అంగన్వాడిల డిమాండ్ల పరిష్కారానికై కృషి చేస్తానని హామీ**

**షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అంగన్వాడీలను కలుసుకున్న ఎమ్మెల్యే**

**తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వినతిపత్రం**

**కార్యాలయం ముట్టడి సందర్భంగా భారీగా మోహరించిన పోలీసులు**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**అంగన్వాడీలు డిమాండ్ చేస్తున్న అనేక సమస్యలు న్యాయసమ్మతమైనవని వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిగా అసెంబ్లీలో ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు. సోమవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్న అంగన్వాడి టీచర్ల సమస్యలకు సంబంధించిన డిమాండ్ల పత్రాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు స్వయంగా అందజేశారు. సిఐటియు నేత ఎన్ రాజు ఎమ్మెల్యే శంకర్ కు అంగన్వాడీల సమస్యలను వివరించారు. ఎలాంటి ఆందోళనలు ధర్నాలు ముట్టడి కార్యక్రమాలు ఉధృతంగా మారకుండా స్థానిక సీఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐలు సుశీల,రామచంద్రయ్య,శ్రీకాంత్ తదితర మహిళా పోలీసులు పెద్ద ఎత్తున క్యాంపు కార్యాలయం వద్ద బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ వారి సమస్యలను స్వయంగా విన్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ,ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించే విధంగా అదేవిధంగా ను రద్దు చేస్తూ డిమాండ్ చేస్తున్న కారణంగా వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినట్లు 18వేల వేతనం పిఎఫ్ సౌకర్యం రిటైర్మెంట్ జీవో నెంబర్ 8 సవరణ,కాళీ పోస్టుల భర్తీ 24 రోజుల సమ్మె వేతనం తదితర సమస్యల పరిష్కారానికి సంబంధించి రాష్ట్ర అసెంబ్లీలో ఈ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు. అంగన్వాడీలు అంటే తమకు ఎల్లప్పుడూ అభిమానమైనది ఆనాడు అంగన్వాడీల పోరాటంలో తాము హామీ ఇచ్చిన విధంగా అన్ని సమస్యలు తీర్చడానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. స్కేల్ పెంచే విధంగా ఇతర సమస్యలను కూడా తాను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని అన్నారు. తప్పకుండా సంబంధిత శాఖ మంత్రి సీతక్కతో కూడా ఈ విషయాలను మాట్లాడతానని అంగన్వాడీలకు చెప్పారు.

### మనసున్న మారాజు మీరు

అంగన్వాడీల ఆందోళన సందర్భంగా సమస్యల డిమాండ్లను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అందజేసే సమయంలో అంగన్వాడి టీచర్లు ఎమ్మెల్యేను మనసున్న మారాజు మీరు మాకోసం ఏమైనా చేయాలి మీరు అంటూ పొగిడారు. ఓవైపు పొగడ్త చేసుకుంటూనే మరోవైపు తమ సమస్యలను సాధించుకొనే విధంగా ఎమ్మెల్యేతో మాట్లాడారు.

### డిమాండ్లను నెరవేర్చాల్సిందే : ఎన్ రాజు

అంగన్వాడీల ఆందోళన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు బైఠాయించిన అంగన్వాడీలను ఉద్దేశించి సిపిఎం నేత రాజు మాట్లాడారు. ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలని విద్యా బోధన బాధ్యత అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇవ్వాలని అదనపు వేతనం చెల్లించాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18,కనీస వేతనం పిఎఫ్ సౌకర్యం అమలు చేయాలని సూచించారు. ఐసిడిఎస్ మంత్రి హామీ ప్రకారం 24 రోజుల సమ్మె వేతనాలు వెంటనే చెల్లించాలని జీవో నెంబర్ 8ని సవరించాలని పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ 2024 జులై 1 నుండి చెల్లించాలన్నారు. మూడు నెలల పిఆర్సి మినీ టీచర్స్ కు 11 నెలల ఏరియర్స్ పదవి విరమణ పొంది పది నెలల సిబిఈ బకయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని సీనియర్టిని బట్టి ఇంక్రిమెంట్ నిర్ణయించాలని కారుణ్య నియామకాలు త్వరగా నిర్వహించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడి ఉద్యోగులకు గ్రాడ్యుటి చెల్లించాలని కోరారు. మొత్తం 15 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అందజేసి వీటిని ప్రభుత్వం ద్వారా సాధించుకునేందుకు కృషి చేయాలని రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జయమ్మ,ఇందిరా, ఊర్మిళ,సంతోష,శ్రీదేవి,శారద,వినోద భారతి సుగుణ మమత సుజాత ప్రేమలత వనజాత వజ్రమ్మ సంతోష నిర్మల చంద్రకళ అరుణ మంజుల నర్సమ్మ సుజాత శోభ నిర్మల శారద లింగమ్మ యాదమ్మ సుగుణ తదితరులతోపాటు రాజు,శ్రీను నాయక్,ఈశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# 17 సెప్టెంబర్‌ను తెలంగాణ విమోచన దినోత్సవంగా జరపాలి..

## విద్యాసాగర్ రావు..






**ప్రజావినికిడి,(షాద్ నగర్)**
బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో 17 సెప్టెంబర్.. ముమ్మాటికి విమోచననే" పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగిందిఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు మాట్లాడుతూ,1998 నుండి బీజేపీ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఉద్యమంగా కొనసాగించింది. ఆ నిరంతర పోరాటం ఫలితంగా ప్రధాని నరేంద్ర మోడీ 2023 నుండి అధికారికంగా ఈ దినోత్సవాన్ని జరుపుతున్నారు. ఇది బీజేపీ చరిత్రలో ఒక మైలురాయి అని అన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎంతో మంది అమరులయ్యారు. సర్దార్ వల్లభాయి పటేల్ ఆపరేషన్ పోలో ద్వారా ఈ ప్రాంతానికి విముక్తి చేకూరింది. వారి త్యాగాలను గౌరవిస్తూ 17 సెప్టెంబర్‌ను తప్పనిసరిగా విమోచన దినోత్సవంగా జరపాలి. వేరే పేర్లతో చరిత్రను వక్రీకరించడం తగదు అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు,పుస్తక రచయిత డా. భాస్కర్ యోగి,కమిటీ సభ్యులు పాతూరి కరుణ,విక్రమ్ రెడ్డి,శ్యామసుందర్ గౌడ్,మధుసూదన్ రెడ్డి,దయాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విమోచన దినోత్సవం కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,గత ప్రభుత్వాలు కాంగ్రెస్ పాలనలో జాతీయ సమైక్యత దినోత్సవం పేరుతో,మరికొందరు ప్రజా పరిపాలన దినోత్సవం పేరుతో విమోచన చరిత్రను వక్రీకరించారు. కానీ విమోచన దినోత్సవం తెలంగాణ గౌరవ చిహ్నం. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను జ్ఞాపకం చేసుకుంటూ,కొత్త తరాలకు ఆ స్ఫూర్తి చేరేలా బీజేపీ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది. ఈ పుస్తకం ఉద్యమ చరిత్రను, వీరుల త్యాగాలను,బీజేపీ పోరాటాన్ని సమగ్రంగా పరిచయం చేస్తుంది అని తెలిపారు.

# రూ.8.82 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ప్రజావినికిడి, (గండిపేట్):**బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని 1,7,8,10, 14,18 అదేవిధంగా 20 డివిజన్లలో వివిధ కాలనీలలో రూ.8.82 కోట్ల నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్మరియు, నూతన సిసి రోడ్ల అభివృద్ధి పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో నిధులను కేటాయిస్తుందని ఇంకా మున్ముందు రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నో నిధులను తీసుకొచ్చి సమగ్రమైన అభివృద్ధి ని ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి.శరత్ చంద్ర,మాజీ మేయర్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కో-ఆప్షన్ మెంబెర్స్,వివిధ పార్టీల నాయకులు, మునిసిపల్ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు



# కరాటే మాస్టర్ సుదర్శన్ ఆధ్వర్యంలో 29వ జాతీయస్థాయి కరాట ఛాంపియన్షిప్ లో మునగనూరు గ్రామ పిల్లలు విజేతలు



**ప్రజావినికిడి,(ఉప్పల్):** 29వ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్. ఉప్పల్ చిల్కానగర్ బొమ్మకి బాలయ్య గార్డెన్స్ లో జాతీయస్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ సుదర్శన్ మాట్లాడుతూ మా పిల్లలు కరాటే పోటీలలో విజేతలుగా గెలుపొందడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు పిల్లలు ఇంకా రానున్న రోజులలో మరిన్ని జాతీయస్థాయి నేషనల్ స్థాయి పోటీలలో పాల్గొనాలని వాళ్ళ ప్రతిభ ఆ పోటీలలో కనపరచాలని కోరుకుంటున్నాను అని అన్నారు కరాటే నేర్చుకోవడం వల్ల పిల్లలు కు ఆత్మరక్షణ ఆత్మవిశ్వాసం ధైర్యం వస్తుందని ప్రతి తల్లిదండ్రులు పరాటాను ప్రోత్సహించాలని మరి ఆడపిల్లలకు ఆత్మ రక్షణగా కరాట ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ సుదర్శన్, దిలీప్ రాజ్,రిధివిక, లక్ష్మణ్,జోష్ణ,అమన్ పాల్గొన్నారు. బహుమతులు పొందిన విజేతలు.. మనిషా సిల్వర్, విశ్వకర్మ శీన గోల్డ్, తస్మిక్ గోల్డ్,లహరి గోల్డ్,వైష్ణవి గోల్డ్,శాస్త్ర గోల్డ్,సుధా వెల్లి గోల్డ్, భవ్య సిల్వర్,హరిత సిల్వర్,మేఘన సిల్వర్,విన్మ సిల్వర్,పవిత్ర గోల్డ్, మానసివిని గోల్డ్, తనసివిని సిల్వర్. భవిష్యత్ గోల్డ్,భాను గోల్డ్,విగ్నేష్ సిల్వర్, విశ్లేషణ గోల్డ్,అర్జున్ సిల్వర్,యెహోను రామ్ గోల్డ్,అమన్ గోల్డ్ ఈ కరాటే పోటీలలో గెలుపొందిన విజేతలు గా నిలిచారు.

# యూరియా చల్లుతానని వెళ్ళి.. విద్యుత్ షాక్ కు గురై రైతు మృతి



**ప్రజావినికిడి,(శంషాబాద్):సెప్టెంబర్ 15,**యూరియా చల్లుతానని వెళ్ళి విద్యుత్ షాక్ కు గురై రైతు మృతి చెందిన ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని పెద్దతూప్రా తాండ కి చెందినరాందాస్ సెప్టెంబర్ 14న ఆదివారం సమయం అందాజ సాయంత్రం 05:00 గంటల సమయంలో రాందాస్ మద్యం తాగిన మత్తులో వారి పొలంలో యూరియా చల్లుతానని వెళ్ళినాడు. తరువాత ఎంతకూ అతను ఇంటికి రాకపోవడంతో అతను తమ్ముడు కేతావత్ మోహన్ కి అనుమానం వచ్చి అదే రోజు రాత్రి 07:30 గంటల సమయంలో పొలం వద్దకు వెళ్ళి చూడగా సోదరుడు కేతావత్ రాందాస్ అతని పొలంలో బోర్లా పడి చనిపోయి ఉన్నాడు. రాందాస్ ని పరిశిలించి చూడగా అతని ఎడమ చేతికి విద్యుత్ షాక్ గాయము కనిపించింది. పక్కనే తెగిపోయి ఉన్న స్టార్టర్ కరెంట్ వైర్ కూడా ఉన్నది. కేతావత్ రాందాస్ మద్యం మత్తులో అతని పొలం లో యూరియా చల్లుతుండగా ప్రమాదవశాత్తూ పొలం లో తెగిపోయి ఉన్న స్టార్టర్ కరెంట్ తీగ రాందాస్ కి షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయినట్లు తెలిసింది. కేతావత్ రాందాస్ మరణంలో అతనికి ఎవరిపై ఎలాంటి అనుమానము లేదు. ప్రమాదవశాత్తూ రాందాస్ కి తగిలిన విద్యుత్ షాక్ వలన అతను చనిపోయినాడు. ఆదివారం రాత్రి అతడి బందువులు రావడానికి ఆలస్యం అవ్వడముతో పోలీస్ స్టేషన్ కి వచ్చి చట్టం ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. ఇట్టి పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# దసరా కల్లా యాసంగి వరి బోనస్ 500 రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయాలి

## బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి



**ప్రజావినికిడి,(కొందుర్గు):**కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన యాసంగి వరి పంట బోనస్ క్వింటాలుకు 500 రూపాయలు దసరా పండగలోపు రైతుల ఖాతాలో జమ చేయాలని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి డిమాండ్ చేశారు. ధాన్యాన్ని సేకరించి నాలుగైదు నెలలు గడుస్తున్న ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన బోనస్ ను విస్మరించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ప్రాణ సంకటంగా మారిందని,ప్రభుత్వం ఇస్తామన్న ఏ హామీని సకాలంలో అందజేయక రైతులను అప్పుల కూపంలోకి నెట్టుతుందని దుయ్యబట్టారు. రైతు కన్నీరు పెట్టిన ఏ రాజ్యం బాగుపడదని రైతు ఉసురు ఊరికే పోదని,రైతు బాగుంటేనే మీ పొట్ట బాగుంటుందనేది గ్రహించాలని అన్నారు. బోనస్ డబ్బులు దసరాలోపు విడుదల చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు.

# కాకి యశ్వంత్ జన్మదిన వేడుకలు



**ప్రజావినికిడి,(కందుకూరు):** మండలం మీర్కాన్ పేట గ్రామంలో కాకి యశ్వంత్ ముదిరాజ్ బర్తే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇలాంటి బర్తేలు ఇంకెన్నో జరుపుకోవాలని ఆయు ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని రానున్న రోజులలో మంచి ప్రతిభ కనబరచాలని తల్లిదండ్రుల ఆశీస్సులతో ఉండాలని సమాజంలో ప్రేమ అనురాగాలతో మెలగాలని ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు తండ్రి కాకి నరసింహ ముదిరాజ్ ఉద్యమకారుడు తెలంగాణ బంధుమిత్రులు పాల్గొన్నారు

## స్కూల్ ప్రిన్సిపల్ రితికా రావు ఆధ్వర్యంలో 29వ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ లో గ్రేట్ అకాడమిక్ నాగోల్ స్కూల్ పిల్లలు విజేతలుగా



**ప్రజావినికిడి,(ఉప్పల్):** 29వ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ ఉప్పల్ చిల్కానగర్ బొమ్మకి బాలయ్య గార్డెన్స్ లో జాతీయస్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ రితికారావు మాట్లాడుతూ మా పిల్లలు కరాటే పోటీలలో విజేతలుగా గెలుపొందడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు పిల్లలు ఇంకా రానున్న రోజులలో మరిన్ని జాతీయస్థాయి నేషనల్ స్థాయి పోటీలలో పాల్గొనాలని వాళ్ళ ప్రతిభ ఆ పోటీలలో కనపరచాలని కోరుకుంటున్నాను అని అన్నారు కరాటే నేర్చుకోవడం వల్ల పిల్లలు కు ఆత్మరక్షణ ఆత్మవిశ్వాసం ధైర్యం వస్తుందని ప్రతి తల్లిదండ్రులు కరాటేను ప్రోత్సహించాలని మరి ఆడపిల్లలకు ఆత్మ రక్షణగా కరాట ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రితికా రావు, కరాటే మాస్టర్ సుదర్శన్,దిలీప్ రాజ్,రిధివిక,లక్ష్మణ్,జోష్ణ, అమన్. పాల్గొన్నారు. బహుమతులు పొందిన విజేతలు,హనీస్కెతన్, గోల్డ్ మెడల్,మణిదీప్ గోల్డ్ మెడల్,అంజలి గోల్డ్,పావని గోల్డ్, సద్దోధన్ గోల్డ్,లోహిత్ గోల్డ్,సిద్దు సిల్వర్, గౌతమ్ సిల్వర్,ఝాను సిల్వర్,క్షమిత్ సిల్వర్, అఖిలేష్ సిల్వర్,ఐశ్వర్య సిల్వర్,అక్షిత సిల్వర్,మానవిత్ బ్రోనజ్,విహాన్ బ్రోనజ్, అభిజిత్ బ్రోనజ్, వసుధ బ్రోనజ్, మనవిత్ బ్రోనజ్, హారిక బ్రోనజ్,స్నేహ బ్రోనజ్,వైష్ణవి బ్రోనజ్, అక్షిత బ్రోనజ్,కరాట పోటీల్లో గెలుపొంది బహుమతులు పొందినారు.

## పదవి విరమణ కేవలం ఉద్యోగానికే సేవలకు కాదు

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి..**

**మొగిలిగిద్ద పాఠశాలలో జనార్దన్ రెడ్డి పదవి విరమణ మహోత్సవం..**

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**



ఏ రంగంలోనైనా పదవి విరమణ సహజమని విరమణ కేవలం ఉద్యోగానికెనని వారి సేవలు సమాజా శ్రేయస్సుకు ఎల్లప్పుడూ అందించాలని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి..మొగిలిగిద్ద పాఠశాలలో ఉపాధ్యాయలు జనార్ధన్ రెడ్డి పదవి విరమణ మహోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,సమాజ శ్రేయస్సులో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని వారు అందించిన సేవల ద్వారా అన్ని రంగాలకు నాణ్యమైన ఉద్యోగులను అందించడంలో ముఖ్యపాత్ర ఉపాధ్యాయులదేనని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ,మాజీ ఎంపిటిసి రాధాకృష్ణ,బీఆర్ఎస్ నాయకులు ఎలికట్ట శేరి శ్రీనివాస్ రెడ్డి మరియు మొగిలిగిద్ద పాఠశాల యాజమాన్యం,గ్రామ నాయకులు గుట్ట రాజు,అన్వారీ రాజు తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్ అసెంబ్లీకి శంషాబాద్ లిమ్స్ హాస్పిటల్ అంబులెన్స్ సేవలు

**ఎమ్మెల్యే శంకర్ బావమరిది డాక్టర్ రామ్ రాజ్ సహకారంతో..**

**ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే నా లక్ష్యం..**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడి**

**త్వరలో ఉచితంగా నాలుగు ఉమ్మడి మండలాలకు ఉచిత అంబులెన్స్ సేవలు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నియోజకవర్గ వ్యాప్తంగా అనారోగ్య పరిస్థితుల వల్ల ఎవరికి కష్టం రాకూడదు..
ఏ కుటుంబానికి కూడా ప్రాణ నష్టం జరగకూడదు.. ప్రస్తుతం ఇదే నా ముందున్న లక్ష్యం.. అందుకే అసెంబ్లీలో ప్రజల ఆరోగ్య రక్షణ లక్ష్యంగా ఉమ్మడి మండలానికి ఒకటి చొప్పున అదనంగా నాలుగు అంబులెన్స్ సేవలను ఏర్పాటు చేయనున్నట్లు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే శంకర్ బావమరిది డాక్టర్ రామ్ రాజ్ వారి సహకారంతో ఎంతో ఔదార్యంతో శంషాబాద్ లిమ్స్ ప్రైవేట్ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ అంబులెన్స్ లను కేశంపేట,ఫరూక్ నగర్ మండలాలతో పాటు, ఉమ్మడి మండలాలైన కొందుర్గుకు చౌదరి గూడలకు కలిపి ఒకటి, కొత్తూరు,నందిగామ మండలాలకు కలిపి మరొకటి ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. వీటిలో డ్రైవర్ సదుపాయం, నర్సు సదుపాయంతో పాటు,ఆక్సిజన్, వెంటిలేటర్ వంటివి ఇతర అత్యవసర వైద్య సదుపాయాల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించిన ఖర్చు మొత్తం తామే భరించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అంబులెన్స్ ల కోసం గ్రామీణ ప్రజలు గంటల తరబడి వేచి ఉండి ప్రాణం మీదికి తెచ్చుకుంటున్న నేపథ్యంలో ఆ నష్టాన్ని నివారించేందుకే ఒక్కో అంబులెన్స్ కు 10 నుంచి 15 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యారంగానికి,వైద్య రంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని,తాను కూడా అదే రీతిలో తన నియోజకవర్గంలో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. సమస్యలతో బాధపడే రోజులను ఈ అంబులెన్స్ వాళ్లు కోరుతున్న చోటుకి తీసుకువెళ్లి వైద్య సేవలు అందిస్తాయని వెల్లడించారు. ఒక్క రూపాయి కూడా వాళ్ల నుంచి తీసుకోకుండా సేవ చేయడం జరుగుతుందన్నారు. క్యాంపు కార్యాలయం ద్వారా కూడా ఆపరేటింగ్ విధానం పెడతామని,ఇక్కడ ఇబ్బందులు ఉన్నా వెంటనే అంబులెన్సును అలర్ట్ చేస్తామని అన్నారు. త్వరలో కమ్యూనిటీ ఆసుపత్రి కూడా 100 పడకలతో అందుబాటులోకి వస్తుందని ఆయన అన్నారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ,షాద్ నగర్



కమ్యూనిటీ ఆసుపత్రికి నిత్యం 1300 పైగా రోగులు వస్తుంటారని, అదేవిధంగా కొందుర్గు,కేశంపేట, చౌదరిగుడా, నందిగామ,చించోడు,బూర్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి 2000 నుంచి 2500 మంది రోగులు వస్తుంటారని వెల్లడించారు. అందరికీ అందుబాటులో ఉండేలా ఎమ్మెల్యే నిర్ణయం తీసుకున్నారని, ఆసుపత్రి తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

### తెలంగాణ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో

# షాద్‌నగర్ క్రీడాకారుల ప్రతిభ





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**సికింద్రాబాద్ లాలాపేట్‌లోని కార్తీక గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించిన తెలంగాణ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్%-%2025 లో షాద్‌నగర్ చెస్ అకాడమీ విద్యార్థులు మెరిసిపోయారు. షాద్‌నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్ ఆధ్వర్యంలో అండర్%-%08,10,12, 14 విభాగాల్లో పోటీపడిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మెరిట్ సర్టిఫికేట్లు,గోల్డ్ మెడల్స్ సాధించారు. రామచంద్ర,శ్రీ హర్షిత్,సాత్విక్, కార్తికేయ,సిద్ధార్థ్ లక్ష్మణ్,ఆయుష్, అరవ్ సాయి,వేదాంష్ చందర్‌లాంటి చిన్న వయసు క్రీడాకారులు ప్రత్యేకంగా రాణించారు. ఈ సందర్భంగా కోచ్ వానరసి జగన్ మాట్లాడుతూ,మెదడుకు పదును పెట్టడానికి చెస్ క్రీడ అత్యుత్తమం. ఇది పిల్లల జ్ఞాపకశక్తిని పెంచి చురుకుదనాన్ని కలిగిస్తుందని అభిప్రాయపడ్డారు. గెలుపొందిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు శ్రీరామ్,చీఫ్ ఆర్బిటర్ చంద్రమౌళి,టోర్నమెంట్ చైర్మన్ సున్జయ్,శ్రీనివాస్ రావు,విదన్ రాజు,ఇతర ఆర్బిటర్లు పాల్గొన్నారు

## అయ్యప్ప దేవాలయ అభివృద్ధికి మరింత సహకారం అందిస్తా

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి కృతజ్ఞతలుతెలిపిన గురు స్వామి గిరీష్ నాయర్,చైర్మన్ జిల్లెల్ల బాల్ రెడ్డి**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**



నియోజకవర్గంలోని నందిగామ మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి దేవాలయం నూతన పునర్నిర్మానం జరిగిన దేవాలయానికి తన వంతు సహకారంగా గుడి మొత్తానికి మార్బుల్ (బండలు) అందించి నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,తన వంతు కృషిగా దేవాలయానికి బండలు అందించడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. నియోజకవర్గం లో ఉన్న గ్రామాల ఆలయల నిర్మాణానికి పూర్తిస్థాయిలో తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం గురుస్వామి గిరిష్ నాయర్,ఆలయ కమిటీ సభ్యులు జిల్లెల్ల బాల్ రెడ్డి ఎమ్మెల్యే ని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ.... అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ పనులు అందరి సహకారంతో వేగంగా పూర్తిస్థాయిలో పనులు పూర్తి చేస్తామని తెలిపారు.,ఇట్టి కార్యక్రమంలో కొత్తూరు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,గురు స్వామి గిరీష్ నయర్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ను గెలిపించుకుంటే ఇదేం కర్మ..

**అంగన్వాడీల వ్యవస్థను ఆగం చేయొద్దు**

**షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి సంసిద్ధం**

**మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాల ప్రతిపాదనను రద్దుచేయాలి..**

**కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీలను అమలుచేయాలి..**

**షాద్ నగర్ పోలీసుల కనుసన్నలలో అంగన్వాడీల ఆందోళన**

**పోలీసుల అదుపులో సిపిఎం నేత ఎన్.రాజు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని అంగన్‌వాడీలు ఆరోపించారు. ఇందుకోసం తీసుకొస్తున్న జాతీయ విద్యావిధానాన్ని, పీఎంశ్రీ పథకాన్ని, మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాల ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, ఎన్నికల సమయంలో అంగన్‌వాడీలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలుచేయాలని షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో అంగన్వాడీలు డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో అంగన్వాడీలు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో సిపిఎం సిఐటియు నేత ఎన్ రాజును స్థానిక డి ఐ వెంకటేశ్వర్,ఎస్సైలు రామచంద్రయ్య,సుశీల తదితరులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు.
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆయనను అదుపులోకి తీసుకొని వారితో మాట్లాడుతున్నారు.
తమ సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం అంగన్‌వాడీలు ధర్నాలు,ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఇదివరకు పలు సందర్భాల్లో మండలాల్లో ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీల సంఘం నేతలు మాట్లాడుతూ,ప్రమోషన్ పొందిన మినీ అంగన్‌వాడీ టీచర్లకు పూర్తి వేతనం చెల్లించాలని, సుప్రీంకోర్టు సూచనల ప్రకారం గ్రాట్యుటీ చట్టాన్ని అమలుచేయాలని, రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని, ఐసీడీఎస్‌కు



బడ్జెట్‌లో నిధులు పెంచాలని, ఖాళీ పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు ముట్టడికి పోలీసులు అభ్యంతరం చెప్పారు ఏదైనా వినతిపత్రం సమర్పిస్తే ఒకే అని ఆందోళనలు ధర్నాలు నిర్వహించకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

# తెలంగాణ మహిళలకు గుడ్‌న్యూస్.. దసరా కానుకగా వారందరి ఖాతాల్లోకి డబ్బులు.?

**హైదరాబాద్సెప్టెంబరు15ప్రజావినికిడి**

తెలంగాణలోని మహిళా సంఘాలకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పిడబ్ల్యుడి వికలాంగుల వృద్ధుల కొత్తగా ఏర్పాటు అయిన స్వయం సహాయక సంఘాలకు గాను రూ. 6.11 కోట్ల రివాల్వింగ్ ఫండ్ విడుదల చేసింది. ఒక్కో సంఘానికి రూ. 15 వేలు అందజేయనున్నారు. దసరాకు ముందే నిధులు ఖాతాల్లో జమ కానున్నాయి. అంతేకాకుండా, దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా 65 లక్షల మంది మహిళలకు 'ఇందిరమ్మ చీరలు' పంపిణీ చేయనుంది. ఈ కార్యక్రమం ఈ నెల 23న ప్రారంభమవుతుంది....నిధుల వినియోగాన్ని పర్యవేక్షించే బాధ్యతను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, జిల్లా, మండల, గ్రామ సమాఖ్యలకు అప్పగించారు. ఈ పర్యవేక్షణ వల్ల నిధులు సక్రమంగా వినియోగంలోకి రానున్నాయి. స్వయం సహాయక సంఘాలు మరింత సమర్థవంతంగా పనిచేయనున్నాయి. ఈ ఫండ్ మొత్తం 32 జిల్లాలకు చెందిన కొత్తగా ఏర్పాటు అయిన స్వయం సహాయక సంఘాలకు అందనుంది. నిధులు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలను ప్రోత్సహించడంతో పాటు, చిన్న వ్యాపారాలను ప్రారంభించడానికి లేదా విస్తరించడానికి ఉపయోగపడతాయి. తద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా బలం చేకూరుతుంది. దసరాకు ముందే ఈ నిధులు మహిళల ఖాతాల్లోకి జమ కానున్నాయని తెలుస్తుంది.

# పార్టీ మారిన పదిమందిపై వేటేయండి

## స్పీకర్‌ను కోరిన బిఆర్ఎస్ పార్టీ -అదనపుకార్యదర్శికి ఆధారాలుసమర్పించిన జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్సెప్టెంబరు15ప్రజావినికిడి**

పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత వేటు- వేయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినట్లు- బిఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. శాసనసభ ప్రాంగణానికి వెళ్లిన ఆ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు శాసనసభ అదనపు కార్యదర్శి ఉపేందర్‌రెడ్డిని కలిశారు. తమ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినట్లు- ఆధారాలు అందించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణను అధికారులు మాకు తెలియజేశారు. వారి వివరణపై భారత రాష్ట్రసమితి



పార్టీ నిర్ణయం చెప్పాలని మాకు మూడు రోజులు గడువు ఇచ్చారని అన్నారు. మేం సుప్రీంకోర్టుకు వెళ్లడంతో ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. స్పీకర్ పదిమంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. దాంతో కొంతమంది ఎమ్మెల్యేలు 'మేం అమాయకులం, కేసీఆర్‌పైన నమ్మకం ఉంది' అని స్పీకర్‌కు వివరణ ఇచ్చారు. దాంతో స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాధానాన్ని మాకు పంపిస్తూ మూడు రోజుల్లో మమ్మల్ని సమాధానం ఇవ్వాలని కోరారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఎక్కువ రోజులు సమయం ఇచ్చిన స్పీకర్ మాకు మాత్రం మూడు రోజులే సమయం ఇచ్చారు. స్పీకర్ గడువు ఇచ్చిన మూడు రోజుల్లోనే మేం సమాధానం ఇచ్చాం' అని అన్నారు. మేం పార్టీ మారలేదని, సీఎం దగ్గరకు వెళ్తే మా మెడలో మూడు రంగుల కండువా కప్పారని పార్టీ మారిన ఎమ్మెల్యేలు అమాయకంగా చెప్పారు. వారు అమాయాకత్వాన్ని నిరూపించుకునే ప్రయత్నం చేశారు.

# చిత్ర నిర్మాణ అనుమతులు ఇక మరింత సులవు

## సింగిల్ విండో ద్వారా అనుమతుకు వెబ్‌సైట్ -చిత్రప్రముఖులతో దిల్‌రాజ్ సమీక్ష

**హైదరాబాద్సెప్టెంబరు15ప్రజావినికిడి**

తెలంగాణా రాష్ట్రంలో సినిమాల చిత్రీకరణ, సినిమాల చిత్రీకరణల కు కావాల్సిన పలు అనుమతులు, సినిమా థియేటర్ ల నిర్వహణకు పొందాల్సిన అనుమతులు, సినీ రంగాభివృద్ధికి కావాల్సిన అనుమతులన్నీ ఒకే విండో ద్వారా పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ రూపొందిస్తోంది. ఈ సులభతర అనుమతులపై రూపొందిస్తున్న ప్రత్యేక వెబ్ సైట్ పై సోమవారం సంబంధిత శాఖలు, ఫిలిం ఇండస్ట్రీ ప్రతినిధులతో ప్రత్యేక వర్క్-షాప్ జరిగింది. బేగంపేట్ టూరిజం ప్లాజా లో జరిగిన ఈ వర్క్ షాప్ కు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, తెలంగాణ ఎఫ్.డీ.సీ మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్ ప్రియాంక, టూరిజం కార్పొరేషన్ ఎం.డీ వల్లూరు క్రాంతిలతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, రాష్ట్ర చలన చిత్ర పరిశ్రమ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎఫ్.డీ.సి చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల చేయూతనిస్తున్నారని, ఈ సదావకాశాన్ని సినీ పరిశ్రమ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సినీ నిర్మాతలు కేవలం స్క్రిప్ట్ తో వస్తే వారి సినిమా నిర్మాణానికి కావాల్సిన షూటింగ్ లొకేషన్లు, వారికి వివిధ శాఖలనుండి కావాల్సిన అనుమతులు, సినీ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక విభాగాలు, టెక్నీషియన్లు, హైదరాబాద్ తోపాటు- రాష్ట్రంలోని



వివిధ నగరాల్లో అందుబాటులో ఉన్న హోటళ్లతో పాటు- సంపూర్ణ సమాచారంతో ఈ వెబ్ సైట్ రూపొందిస్తున్నామన్నారు. ఒక విధంగా చెప్పాలంటే, ఈవిధమైన సౌలభ్యం మొట్టమొదటిసారిగా తెలంగాణా లో మాత్రమే రూపొందిస్తున్నామని దిల్ రాజు అన్నారు. దీనితోపాటు-, సినిమా థియేటర్ల నిర్వహణకు కావాల్సిన బీఫామ్ జారీ విధానాన్ని కూడా ఆన్ లైన్ ద్వారా పొందే సులభతరం విధానాన్ని ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు. సినిమా థియేటర్ల నిర్వహణకు ఇప్పటివరకు నగరాల్లో అయితే సంబంధిత పోలీసు కమీషనర్లు, జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో అయితే ఆయా జిల్లాల అడిషనల్ కలెక్టర్లు జారీ చేసేవారని, ఇకనుండి ఈ అనుమతులన్నింటినీ ఆన్ లైన్ విధానం ద్వారా జారీచేయడానికి రాష్ట్ర ప్రభుత్వ హోమ్ శాఖ తో చర్చించి విధి విధానాలు రూపొందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ వెబ్-సైట్ రూపకల్పన కు సంబంధించి తగు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిగా చిత్ర పరిశ్ర ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులను ఆయన కోరారు. ఈ వెబ్ సైట్ ను పూర్తి స్థాయిలో రూపొందించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డిలతో ప్రారంభిస్తామని తెలియచేసారు.

# విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరం


## ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో అలసత్వం -కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి ఆగ్రహం

**హైదరాబాద్సెప్టెంబరు15ప్రజావినికిడి** :ఫీజు రీయంబర్స్ మెంట్ బ్రాండ్ అంబాసిడర్లం తామేనని సంకలు గుద్దుకున్న కాంగ్రెస్ నేతల నిర్వాకంవల్లే కాలేజీలు మూతపడి లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మూసీ సుందరీకరణ, ఫోర్త్ సిటీ-, మిస్ వరల్డ్ పోటీల పేరుతో వేల కోట్లు- ఖర్చు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం 15 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు కనబడటం లేదా? రాష్ట్ర బడ్జెట్ లో నుండి రూ.8 వేల కోట్ల రూపాయలు చెల్లించలేరా? అంటూ ప్రశ్నించారు. నక్సలైట్లను ఎన్ కౌంటర్ చేయడంపైనా కేంద్ర మంత్రి తీవ్ర స్థాయిలో స్పందించారు. దేశాన్ని రక్షించే ఆర్మీ, చట్టాన్ని కాపాడే పోలీసుల చేతుల్లోనే తుపాకీ ఉండాలి. అట్లా కాకుండా పర్మిషన్ లేకుండా ఎవరి చేతిలో తుపాకీ ఉన్నా సంఘ విద్రోహ శక్తిగానే భావిస్తాం. అందుకే తుపాకీ విడిచి లొంగిపోవాలని కోరుతున్నాం యఅన్నారు. అట్లా కాకుండా తుపాకులతో మేం కాలుస్తూనే ఉంటాం... మీరు మాత్రం చర్చలకు పిలవాల్సిందేనంటే వినే పిరికిపంద ప్రభుత్వం మాది కాదు. నరేంద్రమోదీ ఆధ్వర్యంలో అమిత్ షా నాయకత్వంలో 2026 మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించి తీరుతాం అని స్పష్టం చేశారు. జాతీయ జెండా ఎగరనీయబోమని, ఎన్నికలే జరపనీయబోమని ఏ దేశపోళ్లు అనాలే... మీరే చెప్పాలంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో యూరియా కొరతకు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. సరైన ప్రణాళిక లేకపోవడం,



యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నా చర్యల్లేకపోవడంవల్లే ఈ దుస్థితి తలెత్తిందని చెప్పారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ వద్ద ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథరావులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంవల్ల రాష్ట్రంలోని 15 నుండి 20 లక్షల మంది విద్యార్థుల జీవితాలు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడింది. గత పదేళ్లపాటు- కేసీఆర్ ఫీజు రీయంబర్స్ మెంట్ ఇయ్యక తిప్పలు పెట్టారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కు బ్రాండ్ అంబాసిడర్ మేమేనని ఇన్నాళ్లు సంకలు గుద్దుకున్న కాంగ్రెసోళ్లు 20 నెలలుగా ఆ బకాయిలియ్యకుండా మోసం చేస్తున్నరు. ? కేసీఆర్ కు, మీకు తేడా ఏముంది? పంజాబ్ పోయి చెక్కులిచ్చి బౌన్స్ చేసి తెలంగాణ పరువును బజారున పడేస్తే.... ఈ కాంగ్రెసోళ్లు టోకెన్ల మీద టోకెన్లు ఇస్తూ మోసం చేస్తున్నరే తప్ప పైసా ఇయ్యడం లేదు. కాంగ్రెస్ నమ్మిన పాపానికి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయింది. ఫీజు రీయంబర్స్ మెంట్ పై ఆధారపడి ఈ రాష్ట్రంలో ఏటా 15 లక్షల మందికిపైగా పేద విద్యార్థులు డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడికల్, ఎంబీఏ, ఎంసీఏ వంటి ఉన్నత కోర్సులను చదువుకుంటున్నరు. నాలుగైదు ఏళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ పైసలు చెల్లించకపోతే వాళ్ల పరిస్థితి ఏంది? ఫీజు రీయంబర్స్ మెంట్ ఉందనే ఉద్దేశంతోనే ఉన్నత విద్యా కోర్సుల్లో చేరిన విద్యార్థులు ఇయాళ నడిరోడ్డున పడ్డరు. ఫీజుల కట్టకపోవడంవల్ల కాలేజీలు మెడపట్టి బయటకు నెట్టేస్తున్నయి. ఫోర్త్ సిటీ-, మూసీ సుందరీకరణ, మిస్ వరల్డ్ పోటీ-ల పేరుతో వేల కోట్లు- ఖర్చు చేస్తున్నరు కదా?... పేద విద్యార్థుల కోసం రూ.8 వేల కట్టలేరా? కాలేజీలు బంద్ అయితే విద్యార్థులు ఎటు- పోవాలి? ఏం చదువుకోవాలి? వాళ్ల భవిష్యత్తును రోడ్డున పడేస్తారా? అని మండిపడ్డారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమంటే? కాలేజీ యాజమాన్యాలకు ఆనాడే చెప్పిన. కాంగ్రెస్ టోకెన్ల పేరుతో మోసం చేస్తదే తప్ప మీ గోడు పట్టించుకోదని. ఆనాడు చర్చలకు వెళ్లి వాళ్ల మాటలు నమ్మి కాలేజీ యాజమాన్యాలు మోసపోయాయి. కాలేజీ యాజమన్యాల్లో కొందరు కాంగ్రెస్ తొత్తులు ఉన్నందునే వాళ్లకు ఈ దుస్థితి ఏర్పడింది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. తక్షణమే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది.సుదీర్ రెడ్డి



బాధిత కుమారుడు సాయి కిరణ్ గారికి 1,75,000 రూపాయల ఎల్.ఓ.సీ.ఆందజేస్తున్న శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి .

**ప్రజావినికిడి,మన్సూరాబాద్** :మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆర్.టీ.సీ.సూపర్ వైజర్స్ కాలనీ నందు నివాసం ఉండే రవికిరణ్ గారు కిడ్నీలకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి నిసంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,75,000(ఒక లక్ష డేబై అయిదు వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త ఛాతిరి మధు సాగర్ పాల్గొన్నారు.

# చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

## తండ్రి మరణం జీర్ణించుకోలేక కొడుకు ఆత్మహత్య

**ప్రజావినికిడి,(శంషాబాద్):సెప్టెంబర్ 15,** తండ్రి మరణం జీర్ణించుకోలేక కొడుకు ఆత్మహత్య పాల్పడిన ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో జరిగింది.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని బుజ్జి గడ్డ తండా కి చెందిన రొల్ల వెంకటసుబ్బయ్య



గత కొన్ని రోజుల నుంచి వెంకటసుబ్బయ్య అతని భార్యతో కలిసి దిత్రాజ్ సింగ్ వైస్ ఫార్మా హౌస్ లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వెంకటసుబ్బయ్య తండ్రి గత మూడు నెలల రోజుల క్రితం మరణించిన వార్త విని పుంగిపోయాడు రోజురోజుకు తండ్రి మరణ వార్త గుర్తు చేసుకుంటూ మానసికంగా కృంగిపోయాడు అయితే సోమవారం ఉదయం ఐదు గంటలకు నిద్రలేచి మామిడి తోటలో క్లీన్ చేయడానికి వెళ్తానని చెప్పి అక్కడ మామిడి చెట్టుకు ఒక వైర్ తో ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు.తన భార్య ఫోన్ చేయడంతో ఫోను లేపలేదు అనుమానంతో మామిడి తోటలో వెతికితే చెట్టుకు వైర్ తో ఏలాడి ఉన్న భర్తను చూసి భయభ్రాంతులకు గురైంది. శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసుకొని ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నూతన తోపుడు చెత్త బండ్లను పంపిణీ

## చేసిన కార్పొరేటర్ చింతల అరుణ..



**ప్రజావినికిడి (నాగోల్):** సోమవారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలో నూతన తోపుడు చెత్త బండ్లను పంపిణీ చేసే కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ డి ఈమేడం నీలిమ,జవాన్ దర్శన్ పాల్గొన్నారు.ముఖ్య అతిథులుగా నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితోపాటు బిజెపి నాయకులు సంజీవ రెడ్డి మునిందర్, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,ప్రతి ఒక్కరు కూడా మీ ఇంటి ముందు కు వచ్చే తోపుడు చెత్త బండ్లలోనే చెత్తను వేయాలని,రోడ్లపై చెత్త వేయడం పూర్తిగా నిషేధమని,ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే వారిపై కేసులు నమోదు చేసి ఎనిమిది రోజుల జైలు శిక్ష విధించబడుతుందని స్పష్టం చేశారు.కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ మాట్లాడుతూ,నాగోల్ డివిజన్ శుభ్రంగా, పర్యావరణ హితంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం, జిహెచ్ఎంసి చేపడుతున్న శుభ్ర హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని పిలుపునిచ్చారు.

# బండి సంజయ్‌పై కెటిఆర్ పరువునష్టం దావా

**హైదరాబాద్సెప్టెంబరు15ప్రజావినికిడి** : కేంద్రమంత్రి బండి సంజయ్‌పై పై భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువు నష్టం పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ నిరాధార వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ కేటీ-ఆర్ ఇటీ-వల పిటిషన్ వేశారు. తనకు బహిరంగ క్షమాపణతో పాటు- రూ.10 కోట్లు- చెల్లించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై సిటీ సివిల్ కోర్టు సోమవారం విచారణ జరిపింది. డిసెంబర్ 15న ఈ కేసు విచారణకు హాజరు కావాలని బండి సంజయ్‌కు సమన్లు జారీ చేసింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# పితృపక్షాలకు ప్రసిద్ధం ఈ తీర్థం

## నైమిశారణ్యం సమీపంలో వెలసిన క్షేత్రం - హత్యహరణ తీర్థంలో ఏటా లక్షల మంది రాక

**లక్నో సెప్టెంబరు15ప్రజావినికిడి**
ఈ నెలలో పితృపక్షాలు నడుస్తున్నాయి. పితృదేవతలకు తర్పణాలు వదులుతున్నారు. తిథుల ప్రకారం తద్దినాలు పెట్టని వారు ఈ మాసంలో పెద్దలకు బియ్యం ఇస్తుంటారు. పుష్కరాలసమయంలోనూ నదీ తారాల్లోనూ, ప్రత్యేకించి గయలో శ్రాద్దాలుపెడుతారు. కాశీ కూడా ఇందుకు అనువుగా భావిస్తారు. అయితే మరో తీర్థం కూడా ఇందుకు ప్రత్యేకించి ఉంది. మన దేశంలో అనేక ప్రాముఖ్య పుణ్యక్షేత్రాలు, తీర్థయాత్ర స్థలాలు ఉన్నాయి. ఒకొక్క స్థలం ఒకొక్క విశిష్టతని కలిగి ఉంటుంది. అదే విధంగా మన దేశంలో పితృపక్ష సమయంలో ఒక తీర్థయాత్ర స్థలంలో శ్రాద్ధ కర్మలను నిర్వహించడం. తర్పణం విడవడం.. పూర్వీకుల ఆత్మలకు శాంతిని ఇస్తుందని, వారు మోక్షాన్ని పొందుతారని నమ్ముతారు. ఈ ప్రదేశం శతాబ్దాలుగా సంచరిస్తున్న ఆత్మలకు మోక్షానికి మార్గదర్శకంగా పరిగణించబడుతుంది. ఇక్కడే పాండవులు తమ పూర్వీకులకు శ్రాద్ధ కర్మలను నిర్వహించినట్లు- స్థల పురాణం..ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాలో ఉన్న హత్య హరణ తీర్థం,పితృపక్ష సమయంలో ప్రపంచానికి , మరణానంతర జీవితానికి మధ్య దూరాన్ని తొలగిస్తుంది. ఈ పవిత్ర స్థలం పూర్వీకులను ఋణం నుంచి విముక్తి, చేయడమే కాదు సంచరించే ఆత్మలకు శాంతిని, మోక్షాన్ని అందించే తీర్థ యాత్రా స్థలంగా యుగయుగాల కాలం నుంచి ప్రసిద్ధి చెందింది. రామాయణం, మహాభారత కాలం నుంచి కొనసాగుతున్న సంప్రదాయాలు ఈ ప్రదేశాన్ని మరింత ముఖ్యమైనవిగా చేశాయి. భూమి మధ్యలో ఉన్న పవిత్ర స్థలం ఈ పుణ్యక్షేత్రం హర్దోయ్ జిల్లాలోని బెనిగంజ్ ప్రాంతంలో ఉంది. ఈ ప్రదేశం భూమి మధ్యలో ఉందని చెబుతారు. పితృపక్ష సమయంలో ఈ ప్రదేశం ప్రపంచానికి , మరణానంతర జీవితానికి మధ్య దూరాన్ని



తొలగిస్తుందని నమ్ముతారు. ఇక్కడ చేసే నిర్వహించే శ్రాద్ధ కర్మలు, ప్రార్థనలు నేరుగా పూర్వీకులకు చేరుతాయని నమ్మకం. అందుకే పితృ పక్ష సమయంలో ఈ తీర్థయాత్రా స్థలంలో భారీ రద్దీ నెలకొంటుంది.సంచరిస్తున్న ఆత్మలకు శాంతి, మోక్షం ఇచ్చే ప్రదేశం హర్దోయ్ లోని బెనిగంజ్ ప్రాంతంలో ఉన్న హత్యహరన్ తీర్థం ప్రాముఖ్యత రామాయణం, మహాభారతకాలం నాటిది. వేదాల ప్రకారం ఈ ప్రదేశం ఒకప్పుడు శివుడు తపస్సు చేసిన ప్రదేశం. శివ పురాణం ప్రకారం పార్వతి దేవి దాహం తీర్చడానికి.. శివుడు సూర్య భగవానుడికి అర్ఘం ఇస్తూ.. ఆ నీటి ద్వారా ఒక చెరువును సృష్టించాడు. అప్పుడు పార్వతి దేవి ఈ చెరువులోని నీటిని తాగింది. సూర్య గ్రహణం రోజున దానం చేయడం ఫలవంతం.. వేటిని దానం చేయాలంటే.. మహాభారత యుద్ధం తర్వాత పాండవులు యుద్ధంలో మరణించిన తమ కుటుంబ సభ్యులకు ఇక్కడే తర్పణం ఆచరించారు. ఈ ప్రదేశంలో శ్రద్ధా తర్పణం చేయడం వల్ల అసంతృప్త ఆత్మలకు శాంతి, మోక్షం లభిస్తుందని నమ్ముతారు. అదేవిధంగా అయోధ్యకు తిరిగి వచ్చేటప్పుడు బ్రహ్మహత్యా పాపం నుంచి బయటపడటానికి శ్రీరాముడు కూడా ఈ కుండంలో స్నానమాచరించాడని నమ్మకం. ఆ తర్వాత ఈ ప్రదేశం మోక్షాన్ని అందించే తీర్థయాత్రగా ప్రసిద్ధి చెందింది. నైమిశారణ్యంతో ముడిపడి ఉన్న ప్రాముఖ్యత ఈ తీర్థయాత్ర స్థలం ఋషుల తపస్సు స్థలం అయిన నైమిశారణ్యానికి సమీపంలో ఉంది. ఇది దీని ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. వేదాలు , పురాణాలలో నైమిశారణ్యాన్ని తపస్సు , జ్ఞాన కేంద్రంగా పరిగణిస్తారు. అందువల్ల హత్య హరణ తీర్థం ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాముఖ్యత రెండూ చాలా లోతైనవి.
పితృ పక్షంలో విశేష ప్రాముఖ్యత పితృ పక్ష సమయంలో దేశ విదేశాల నుంచి భక్తులు తమ పూర్వీకులకు తర్పణం, శ్రద్ధా కర్మలను చేయడానికి ఇక్కడకు వస్తారు. ఇక్కడ చేసే దానధర్మాలు , స్నానం పూర్వీకుల ఆశీస్సులను ప్రసాదిస్తుందని నమ్ముతారు.చెరువు చుట్టూ ఉన్న పురాతన చెట్లు- , రాళ్ళు ఇప్పటికీ ఈ ప్రదేశం ప్రాచీనత, దైవత్వానికి నిదర్శనంగా ఉన్నాయి.

# ఎన్నికల సంఘం ప్రధాని మోదీ చేతిలో బందీ అయింది: షర్మిల

**సెప్టెంబరు15ప్రజావినికిడి**
కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) పనితీరుపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో బందీగా మారిందని, బీజేపీకి ఎన్నికల ఏజెంట్‌గా పనిచేస్తోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలంతా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.
ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ఈసీ, పూర్తిగా బీజేపీ ప్రయోజనాల కోసం పనిచేస్తోందని షర్మిల ఆరోపించారు. కేవలం ఎన్నికల సంఘమే కాకుండా సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను శాఖ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలన్నీ ప్రధాని మోదీ గుప్పిట్లో ఉన్నాయని, ఆయన ఆదేశాల మేరకే పనిచేస్తున్నాయని విమర్శించారు. ఈ వాస్తవాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రజల ముందు ఉంచారని, ఇది నేటి భారత ప్రజాస్వామ్య



దుస్థితికి నిదర్శనమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆరోపణలకు బలం చేకూరుస్తూ, దేశంలో జరుగుతున్న ఓట్ల అవకతవకలకు సంబంధించి కొన్ని ఉదాహరణలను ఆమె ప్రస్తావించారు. కర్ణాటకలోని మహాదేవపుర నియోజకవర్గంలో ఏకంగా లక్ష దొంగ ఓట్లను నమోదు చేశారని, అవన్నీ నకిలీ ఫోటోలు, పేర్లు, చిరునామాలతో సృష్టించినవేనని ఆమె ఆరోపించారు. అదేవిధంగా, మహారాష్ట్ర ఎన్నికల సమయంలో పోలింగ్ చివరి గంటలో, అంటే సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య, అనూహ్యంగా 60 లక్షలకు పైగా ఓట్లు పోల్ అయ్యాయని, ఆ ఓట్లు ఎవరు వేశారో చెప్పడానికి ఈసీ వద్ద ఎలాంటి ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ లేదని ఆమె దుయ్యబట్టారు.ఎన్నికలకు కేవలం ఐదు నెలల ముందు కోటికి పైగా కొత్త ఓట్లు నమోదు కావడం వెనుక పెద్ద కుట్ర ఉందని షర్మిల అనుమానం వ్యక్తం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగిస్తూ, వారికి అనుకూలంగా దొంగ ఓట్లను చేర్చడం ద్వారా ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఆమె మండిపడ్డారు. ఈ ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త పోరాటానికి సిద్ధమైందని తెలిపారు. ఈ పోరాటంలో భాగంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు ప్రకటించారు. సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజలందరూ ఇందులో పాల్గొని తమ మద్దతు తెలియజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# పాలకులు అధికార దాహం వీడాలి !

**సెప్టెంబరు15ప్రజావినికిడి**
దేశంలో దాదాపు ఏడెనిమిదేళ్ల పాటు జిఎస్టీతో వాతలు పెట్టిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు, అందులో కొంత తగ్గించి నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు అంటోంది. ఆషాడం సేల్ లాగా తగ్గించి అమ్ముకోవడం అన్నది గుర్తుకు వస్తోంది. నిజానికి జిఎస్టీ ప్రకటించినప్పుడు అతిపెద్ద సంస్కరణగా అభివర్ణించారు. ఇప్పుడేమో రాబోయే తరం కోసం సంస్కరణ అంటున్నారు. ఇంతకాలం నెత్తీనోరు మొత్తుకున్నా జిఎస్టీ తగ్గించలేదు. ఇన్సూరెన్స్‌లపైనా జిఎస్టీ విధించారు. దాదాపు 11 ఏళ్ల తరవాత ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ..వారు అలా చేశారని..ఇలా చేశారని విమర్శిస్తూ పాలన సాగించడం సిగ్గుచేటు. జిఎస్టీ తగ్గింపులే కాదు...నిరుద్యోగ సమస్యకు కూడా పరిష్కారం చూపాలి. అలాగే ఉపాధి, ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలి. యూరియ కొరతతో రైతులు నానా అగచాట్ల పడుతున్నా, వారు తిరుగుబాటు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదో హెచ్చరికగా చూడాలి. రైతాంగం పట్ల నిర్లక్ష్యానికి పరాకాష్టగా చూడాలి. ధరలను అదుపు చేయడం, నిరుద్యోగం లేకుండా చూడడం, పండించిన ధాన్యం లేదా వ్యవసాయ ఉత్పత్తులు కొనేలా మార్కెట్ సౌకర్యం కల్పించడం చేయాలి. బంగారం ధరలు పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయ కారణాలు చూపి తప్పించుకోకుండా ఎందుకిలా పెరుగుతున్నాయో విశ్లేషించాలి. అలాగే రాజకీయ పెత్తనం తగ్గాలి. రాజకీయంగా ఎంపిలు,



ఎమ్మెల్యలే జీతభత్యాలు తగ్గాలి. ఒక్కో ఎమ్మెల్యేకు కనీసం 4-5 లక్షల మధ్య నెలవారీ చెల్లింపులు అధికంగా భావించాలి. డబుల్ పెన్షు వెంటనే ఆగాలి. కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా ఖర్చులు తగ్గించు కోవాలి. ఆస్తులు అమ్ముకోవడం ద్వారా ఆస్తులు సమకూర్చాలన్న భవన సరికాదు. పొరుగుదేశాల్లో ఆందోళనలు కనువిప్పు కావాలి. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో ప్రజల తిరుగుబాటుకు కారణాలు తెలుసుకుని మనవద్ద కూడా అలాంటివి జరక్కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. చిన్నదేశాల్లో అస్థిరతకు విదేశీ హస్తం కూడా కారణం ఉండవచ్చు. అయితే ప్రజల్లో అసంతృప్తి, అసహనం గూడుకట్టుకొని ఉండడం వల్లనే తిరుగుబాట్లు వస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో విదేశీ శక్తి కూడా తోడవుతుండవచ్చు. ఎందుకంటే ధరలు, అణచివేత, నిరుద్యోగం, రైతుల సమస్యలు ఇత్యాదివన్నీ ప్రజల్లో ఆందోళనకు కారణంగా చూడాలి. ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు తన ప్రభుత్వానికి ఇబ్బంది ఏర్పడినప్పుడల్లా విదేశీ హస్తం అని నిందించేవారు. ఇప్పుడు మోడీ కూడా పదేపదే కాంగ్రెస్‌ను బూచిగా చూపి తప్పించుకో జూస్తున్నారు. ప్రభుత్వాలు, వ్యవస్థలలో అవినీతి పెరిగిపోవడం వల్లనే మన దేశం అభివృద్ధి చెందాల్సి నంతగా చెందలేదు. రాజకీయ లాలూచీ, అవినీతి కారణంగా దేశం భ్రష్టు పట్టిపోతోంది. రాజ్యాంగబద్ధ సంస్థలలో కూడా అవినీతి చొరబడటం వల్ల సామాన్యులకు న్యాయం దొరకని దుస్థితి ఏర్పడింది. వివేకా నందరెడ్డి హత్య జరిగి ఆరేల్లయినా తేల్చలేక పోయారు. సిబిఐ, ఇడి కేసులు కూడా ఏమీ తేల్చడం లేదు. కాళేశ్వరం,ఇ-కార్ రేసులో అవినీతిని నిగ్గు తేల్చడం లేదు. కేసులే అపరిష్కృ తంగా ఉన్నాయంటే న్యాయ వ్యవస్థపైన, ప్రభుత్వాలపైన ప్రజలకు నమ్మకం ఎలా ఉంటుందన్నది పాలకులు ఆలోచన చేయాలి. నేపాల్‌లో కేవలం ఒక్క కారణంతోనే తిరుగబాటు రాలేదు. ప్రభుత్వంపై ప్రజల్లో అప్పటికే అసంతృప్తి గూడుకట్టుకొని ఉంది.అనేక అంశాలు ఇందుకు తోడయ్యాయి. శ్రీలంకలో కూడా ఆ దేశ అధ్యక్షుడి భవనంపై ప్రజలు దాడి చేసి అధ్యక్షుడి బెడ్ రూంలోనూ, స్నానాల తొట్టిలోనూ కూర్చొని ఫొటోలకు పోజులిచ్చారంటే ప్రభుత్వంపై ఎంత విరక్తి చెందారో అర్థం చేసుకోవచ్చు. ఆ తిరుగు బాట్ల తర్వాత శ్రీలంక, బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాలు మారినా ప్రజల జీవితాలు మాత్రం బాగుపడలేదు.

# నాగమల్లయ్య హత్యపై తీవ్రంగా స్పందించిన ట్రంప్

## అమెరికాను సురక్షితం చేయడమే లక్ష్యం



వాషింగ్టన్ **సెప్టెంబరు15ప్రజావినికిడి** అమెరికాను మళ్లీ సురక్షితం చేయడమే తమ లక్ష్యమని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించబోమని అన్నారు. అక్రమ వలసలను ఇక ఎంతమాత్రం ఉపేక్షించబోమని అన్నారు. డాలస్‌లో భారతీయుడు చంద్ర నాగమల్లయ్యను క్యూబా వలసదారుడు హత్య చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. నిందితుడిపై ఫస్ట్ డిగ్రీ కింద అభియోగాలు నమోదు చేసి విచారణ చేపడతామని హామీ ఇచ్చారు. 'ఇకపై అక్రమ వలసదారులపై మెతకవైఖరి అవలంబించబోమని స్పష్టం చేశారు. 'చంద్ర నాగమల్లయ్య హత్య కేసులో సంచలన విషయాలు నా దృష్టికి వచ్చాయి. డాలస్‌లో మల్లయ్యకు మంచి పేరుంది. అలాంటి వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. తన భార్య, కుమారుడు చూస్తుండగానే ఈ ఘోరం జరిగింది. మా దేశానికి సంబంధం లేని, క్యూబాకు చెందిన అక్రమ వలసదారుడు ఈ దురాగతానికి పాల్పడ్డాడు' అని ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికలో పోస్టు పెట్టారు. గతంలో బైడెన్ ప్రభుత్వం అనుసరించిన విధానమే నిందితుడు మార్టినెజ్ అమెరికాలో నివసించేందుకు దోహదపడిందని ట్రంప్ విమర్శించారు. అతడికి నేరచరిత్ర ఉన్నా.. నివాసానికి అనుమతించారని ధ్వజమెత్తారు. 'ఈ వ్యక్తి క్రూరమైన నేరాలకు పాల్పడి గతంలోనే అరెస్టయ్యాడు. చిన్నారిపై లైంగిక దాడి, దొంగతనం తదితర కేసులు అతడిపై నమోదయ్యాయి. అలాంటి వ్యక్తిని బైడెన్ మా గడ్డ మీదకు తీసుకొచ్చారు. ఎందుకంటే క్యూబా ఇలాంటి దుష్టులను తమ దేశంలో ఉంచుకోవాలను కోలేదు. అక్రమ వలసదారులపై ఇక సున్నితంగా వ్యవహరించబోను' అంటూ ట్రంప్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 10న ఓ మోటెల్‌లో నాగమల్లయ్య హత్యకు గురయ్యారు. క్యూబాకు చెందిన యోర్డానిస్ కోబోస్ మార్టినెజ్ ఈ దారుణానికి పాల్పడ్డాడు. వెంటనే పోలీసులు అతడిని అరెస్టు చేశారు. నాగమల్లయ్య తల నరికి మరీ దానికి చెత్తబుట్టలో వేయడంతో ఈ కేసు సంచలనంగా మారింది.

# వైద్య కళాశాలల పేరుతో 5వేల కోట్లు అప్ప

## జగన్ చేసిన ఆ అప్పుఎక్కడికి మళ్లిందో

## టిడిపి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శలు



రాజమహేంద్రవరం **సెప్టెంబరు15ప్రజావినికిడి** :రాష్ట్రంలో వైద్య కళాశాలలు నిర్మిస్తామని జగన్ ప్రభుత్వం రూ.5వేల కోట్ల అప్పు చేసిందని.. ఆ నిధులు ఎటు మళ్లించారో సమాధానం చెప్పాలని తెదేపా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ అన్నట్టుగా రాజమహేంద్రవరం మెడికల్ కాలేజీ చూసి ఆహా అనలేం. వైకాపా కార్యాలయాన్ని మాత్రం ఓహో అనేలా నిర్మించుకున్నారు. ప్రైవేటీకరణకు పీపీపీకి మధ్య వ్యత్యాసం తెలియని జగన్ ఐదేళ్లు సీఎంగా ఎలా పనిచేశారు. అనేక అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో పీపీపీ విధానంలోనే వైద్య కళాశాలలు కొనసాగుతున్నాయి. పీపీపీ మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటా మెరిట్ సీట్లను కూటమి ప్రభుత్వం 42 నుంచి 50 శాతానికి పెంచింది. జగన్ అధికారంలో ఉండగా ఎందుకు పెంచలేదో వైకాపా సమాధానం చెప్పాలి. జగన్ మాపై బురద చల్లేసి కడుక్కోమంటు-న్నారు. ఫ్యాక్షన్ తరహాలో మెడికల్ కాలేజీల కాంట్రాక్టర్లను బెదిరిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల మధ్య జగన్ ఉండటం శ్రేయస్కరం కాదు. రాష్ట్ర శ్రేయస్సు కోసం ఆయన జైలులో ఉండటమే మంచిది. జగన్ తరహాలోనే ఆయన శిష్యులు కూడా ఫేక్ మాటలు మాట్లాడుతున్నారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రోజురోజుకీ దిగజారిపోతున్నారని ఆదిరెడ్డి వాసు విమర్శించారు. గోదావరి పుష్కరాల పనులు డిసెంబర్ నుంచి ప్రారంభమవుతాయని ఆదిరెడ్డి వాసు తెలిపారు. రూ.1500 కోట్లతో అధికారులు అంచనాలు రూపొందించారన్నారు. రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఎన్నికల్లో నాలుగోసారి విజయం సాధించబోతున్నామని చెప్పారు.
-----------------

# కర్నూలు జిల్లాలో దారుణం

## పాఠశాల కాంపౌండ్ వాల్ కూలి విద్యార్థి దుర్మరణం

కర్నూలు **సెప్టెంబరు15ప్రజావినికిడి** కర్నూలు జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. కవ్వాడి వీధిలోని ఓ ప్రైవేటు- పాఠశాల గోడ కూలి విద్యార్థి మరణించాడు. వివరాల్లోకి వెళ్తే.. పాతబస్తీలోని కీర్తి ఇంగ్లీస్ మీడియం స్కూల్‌లో రాఖీబ్ (5) ఒకటో తరగతి చదువుతున్నాడు. సోమవారం నాడు అతను స్కూల్‌కు ఆలస్యంగా వచ్చాడు. రాఖీబ్‌తో పాటు- ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను టీచర్ క్లాస్ బయట కాంపౌండ్ వాల్‌వద్ద నిల్చోబెట్టారు. ఈ క్రమంలో శిథిలావస్థలో ఉన్న కాంపౌండ్ గోడ కూలి విద్యార్థులపై పడింది. ఈ ఘటనలో రాఖీబ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఐదుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం కర్నూలు ఆస్పత్రికి తరలించారు. ప్రైవేటు స్కూల్ గోడకూలి విద్యార్థి మరణించడం పట్ల మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కర్నూలు జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రైవేటు-
స్కూళ్లలో భద్రతా ప్రమాణాల విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి బాలుడి కుటుంబానికి న్యాయం చేస్తానని స్పష్టం చేశారు.

# మరో మూడ్రోజులు భారీ వర్షాలు

## వాతావరణశాఖ హెచ్చరిక

హైదరాబాద్ **"సెప్టెంబరు15ప్రజావినికిడి** తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని.. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం సిద్దిపేట, రంగారాఎడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు కురిసే అవకాశం ఉందని వివరించింది.ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, వరంగల్‌తో పాటు- పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట గ్రామంలో 24.5 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది.

# పాకిస్థాన్ పనికి మాలిన జట్టు

**• సునీల్ గవాస్కర్ విమర్శలు**



భారత్ చేతిలో చిత్తయిన పాకిస్థాన్ జట్టుపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ విమర్శలు గుప్పించాడు. ప్రస్తుత పాకిస్థాన్ జట్టు పనికి మాలిన టీమ్ అని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్ 2025లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా చెలరేగిన భారత్ 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్.. భారత బౌలర్ల ధాటికి 9 వికెట్లు కోల్పోయి 127 పరుగులే చేసింది. భారత స్పిన్నర్లను ఎదుర్కోలేకపోయిన పాక్ బ్యాటర్లు మొత్తం 63 డాట్ బాల్స్ ఆడారు. ఓ దశలో పాకిస్థాన్ 100 పరుగుల్లోపే ఆలౌటయ్యేలా కనిపించింది. చివర్లో షాహీన్ షా అఫ్రిది దూకుడుగా గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ 15.5 ఓవర్లలోనే ఛేదించింది. ఈ మ్యాచ్ అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన గవాస్కర్.. పాకిస్థాన్ ఆట ఆ జట్టు స్థాయికి తగ్గట్లు లేదన్నాడు. 'అజయ్ జడేజా, వీరేంద్ర సెహ్వాగ్, ఇర్ఫాన్ పఠాన్ నాతో ఏకీభవిస్తారో లేదో తెలియదు. కానీ నేను 1960 నుంచి పాకిస్థాన్ జట్టును గమనిస్తున్నాను. హనీఫ్ మొహమ్మద్ వంటి గొప్ప ఆటగాడిగా చూడటానికి నేను చర్చ్‌గేట్ స్టేషన్ నుంచి వాంఖడే స్టేడియం వరకు పరుగెత్తిన జ్ఞాపకాలు నాకు ఉన్నాయి. అప్పటి నుంచి పాకిస్థాన్ క్రికెట్‌ను నేను నిశితంగా చూస్తున్నాను. కానీ ఈ రోజు మొదటి సారి ఇది పాకిస్థాన్ జట్టు కాదనిపించింది. ఇదో పనికిమాలిన జట్టులా అనిపించింది.'అని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. గవాస్కర్ వ్యాఖ్యలతో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ వసీం అక్రమ్ ఏకీ భవించాడు. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌ను రీడ్ చేయడంలో పాకిస్థాన్ యువ బ్యాటర్లు విఫలమయ్యారని చెప్పాడు. 63 బంతులు డాట్ చేశారని, అక్కడే మ్యాచ్ పోయిందని అభిప్రాయపడ్డాడు.

# ఈ విజయం భారత్ సైన్యానికి అంకితం

**• టీమిండియా కెప్టెన్ సూర్య కుమార్ ప్రకటన**



దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ 2025 మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై చిరస్మరణీయ విజయాన్ని సాధించింది. ఈ విజయం పై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సంతృప్తిని వ్యక్తం చేశాడు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో బాధితులు, కుటుంబాలకు ఆయన నివాళులర్పించారు. భారత సాయుధ దళాలకు సంఘీభావం తెలిపారు. పాకిస్తాన్‌పై సాధించిన విజయాన్ని భారత్ ఆర్మీ ధైర్యసాహసాలకు అంకితం చేశారు. జట్టు ప్రదర్శన వారికి గర్వకారణంగా ఉంటుందని ఆకాంక్షించారు. "ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. సరైన సందర్భం, సమయాన్ని వెచ్చించి, పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితుల కుటుంబాలకు మేము అండగా నిలుస్తాము."మేము మా సంఘీభావాన్ని తెలియజేస్తున్నాం. చాలా ధైర్యసాహసాలు ప్రదర్శించిన మా సాయుధ దళాలన్నింటికీ ఈ విజయాన్ని అంకితం చేయాలనుకుంటున్నాము. "వారు మనందరికీ స్ఫూర్తినిస్తూనే ఉంటారని ఆశిస్తున్నాను. వారి ఆనందం కోసం మాకు అవకాశం దొరికినప్పుడల్లా మైదానంలో అలరిస్తూనే ఉంటాం" అని భారత కెప్టెన్ సూర్యకుమార్ కామెంట్స్ చేశాడు.సూర్యకుమార్ విజయాన్ని ప్రతిబింబిస్తూ, ఈ గెలుపు దేశానికి "సంపూర్ణమైన రిటర్న్ గిఫ్ట్"గా అభివర్ణించాడు.పాకిస్తాన్‌పై ఆధిపత్యం చెలాయించిన భారత కెప్టెన్ జట్టును అద్భుతంగా నడిపించాడు. సూర్యకుమార్ 37 బంతుల్లో అజేయంగా 47 పరుగులు చేసి, ఏడు వికెట్లు చేతిలో ఉండగా కేవలం 15.5 ఓవర్లలో 128 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి భారత్‌లో స్ఫూర్తిని నింపాడు. ప్రత్యర్థి ఎవరనేది సంబంధం లేకుండా, జట్టు కోసం ప్రతి మ్యాచ్‌ను గెలిచేలా సిద్ధంగా ఉండటం, ఫోకస్డ్‌గా స్థిరంగా ఉండటమే తమ ప్రాముఖ్యత అని భారత కెప్టెన్ నొక్కి చెప్పాడు.స్పిన్నర్ల పాత్రను హైలైట్ చేస్తూ, మిడిల్ ఓవర్లలో వారి చేసే పని ఆటకు టోన్‌ను మార్చేస్తుందని అన్నాడు. కుల్దీప్ యాదవ్ గేమ్ ప్లాన్‌కు కట్టుబడి ఉండటం వల్లే అద్భుతం చేయగలిగాడని ప్రశంసించాడు. భారత స్పిన్ త్రయం - కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి అద్భుతమైన స్పెల్‌తో పాకిస్తాన్ బ్యాటింగ్ లైనప్‌ను ఛేదించారు. వారిని 20 ఓవర్లలో 127/9కి పరిమిత చేశారు. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అభిషేక్ శర్మ భారత్‌కు మంచి ఆరంభాన్ని అందించాడు.బౌండరీలు, సిక్సరలుతో విరుచుకుపడ్డాడు. ఓ దశలో టాప్-ఆర్డర్ వికెట్లు పడిపోయిన తర్వాత కూడా, సూర్యకుమార్ యాదవ్ తిలక్ వర్మ మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పి భారత్‌ను సులభంగా విజయం దిశగా నడిపించారు. ఈ విజయం మైదానంలో విజయం కంటే ఎక్కువ. ఆపరేషన్ సిందూర్ తర్వాత రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో వచ్చిన ఈ విజయం మెన్ ఇన్ బ్లూకు మరింత స్పెషల్ గా చెప్పవచ్చు. భారత్‌పై భారీ స్కోరు నమోదు చేయాలనే టార్గెట్‌తో పాకిస్తాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ వారి టాప్ ఆర్డర్ తడబడింది, మొదటి రెండు ఓవర్లలోనే రెండు వికెట్లు పడిపోయాయి. భారత్ బౌలింగ్ యూనిట్ మరోసారి ఆధిపత్యం చెలాయించింది. వికెట్లు తీస్తూ, డాట్ బాల్స్ వేస్తూ పాకిస్తాన్‌ను ఎక్కువ టైం సైలెంట్‌గానే ఉంచింది. స్పిన్నర్లు అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఎక్కువ పరుగులు ఇవ్వకుండా క్రమం తప్పకుండా వికెట్లు తీసుకున్నారు.సైమ్ అయూబ్ చేతిలో మూడు వికెట్లు కోల్పోయినప్పటికీ భారత్ తన లక్ష్యాన్ని ఈజీగానే ఛేదించింది. తొలి బంతి నుంచే పాకిస్తాన్ బౌలర్లపై భారత్ బ్యాటర్లు ఆధిపత్యం ప్రదర్శించారు. మొత్తానికి మ్యాచ్‌లో అన్ని విభాగాల్లో పాకిస్తాన్‌పై భారత్ పై చేయిసాధించింది.

# పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ జంప్

**• ప్రెజెంటేషన్ కార్యక్రమానికి దూరం**



ఆసియా కప్ 2025లో బిగ్ మ్యాచ్‌లో, భారత జట్టు పాకిస్తాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించి ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ జరగక ముందు ఎంత హీట్ పుట్టించిందో జరుగతున్న టైంలో అదే హీట్ కొనసాగింది. మ్యాచ్ తర్వాత కెప్టెన్‌ల ప్రవర్తన గురించి కూడా అంతే చర్చ జరిగింది. భారత్‌తో ఓడిపోయిన తర్వాత పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆగా కళ్ళు మూసుకుని కనిపించాడు. ప్రజంటేషన్ కార్యక్రమానికి ముందే అక్కడి నుంచి పారిపోయాడు.మ్యాచ్ ఓడిపోయిన తర్వాత, సాధారణంగా ఓడిపోయిన జట్టు కెప్టెన్ పోస్ట్-మ్యాచ్ ప్రెజెంటేషన్‌కు వస్తాడు, కానీ సల్మాన్ అలీ ఆగా దీనిని పూర్తిగా విస్మరించాడు. అతను ఓటమిని తట్టుకోలేక బ్రాడ్‌కాస్టర్‌లకు ఇంటర్వ్యూ ఇవ్వడానికి కూడా సిద్ధంగా లేడని చెబుతున్నారు. అతని గైర్హాజరు సోషల్ మీడియాలో చాలా ప్రశ్నలను లేవనెత్తింది. ట్రోలింగ్ నడుస్తోంది. మ్యాచ్‌కు ముందు, తరువాత, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆగా మధ్య చేతులు కలుపుకునే దృశ్యం కూడా కనిపించలేదు. టాస్ తర్వాత కూడా ఇద్దరి మధ్య దూరం. మ్యాచ్ ముగిసిన తర్వాత కూడా సూర్యకుమార్ యాదవ్ నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్ళాడు.ఈ మ్యాచ్‌లో భారత్ విజయంలో అసలు హీరో కుల్దీప్ యాదవ్. అతను తన స్పిన్ బౌలింగ్‌తో పాకిస్తాన్ బ్యాటింగ్‌ను దెబ్బతీశాడు. కుల్దీప్ మాట్లాడుతూ, బ్యాట్స్‌మన్ ఎంత సెట్ అయినా సరే తాను వేసిన మొదటి బంతినే వికెట్ తీసే బంతిగా మార్చడమే తన వ్యూహమని చెప్పాడు. కొన్నిసార్లు తన బౌలింగ్‌లో ఎక్కువ మార్పులు చేస్తానని, కానీ తన దృష్టి ఎల్లప్పుడూ బ్యాట్స్‌మన్ పరిస్థితిని అర్థం చేసుకోవడం, తదనుగుణంగా బంతిని వేయడంపై ఉంటుందని అతను తెలిపాడు. కుల్దీప్‌ను అద్భుత ప్రదర్శనకు "మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్"గా ఎంపిక చేశారు.భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విజయం సాధించిన తర్వాత భావోద్వేగ ప్రకటన చేశాడు. ఈ విజయాన్ని భారత సాయుధ దళాలకు అంకితం చేస్తూ అమరులైన సైనికుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశాడు. దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికుల పేరిట ఈ విజయమని సూర్యకుమార్ అన్నారు.

# సిరాజ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు

భారత ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్ ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ గా ఎంపికయ్యారు. ఈ రేసులో న్యూజిలాండ్, వెస్టిండీస్ ఆటగాళ్ల నుండి ఆయనకు గట్టి పోటీ ఎదురైంది. కానీ, చివరికి సిరాజ్ విజయం సాధించారు. ఆగస్టు 2025 నెలకిగాను ఆయనకు ఈ అవార్డు లభించింది. సిరాజ్‌తో పాటు ఈ రేసులో మ్యాట్ హెన్రీ, జైడెన్ సీల్స్ కూడా నామినేట్ అయ్యారు. కానీ, భారత పేసర్ వారిద్దరిపై పైచేయి సాధించారు. ఇంగ్లాండ్ పర్యటనలో టెస్ట్ సిరీస్‌ను డ్రా చేయడంలో మొహమ్మద్ సిరాజ్ పాత్ర చాలా కీలకంగా ఉంది. 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమంగా ముగిసింది. అందులో మొహమ్మద్ సిరాజ్ బంతితో అత్యంత విజయవంతమైన ఆటగాడిగా నిలిచారు. అతను 5 టెస్టుల 9 ఇన్నింగ్స్‌లలో అత్యధికంగా 23 వికెట్లు తీశారు. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో సిరాజ్ 2 సార్లు 5 వికెట్లు, 1 సారి 4 వికెట్లు తీసి అద్భుతం చేశారు. ఆయన 32.43 సగటుతో 23 వికెట్లు పడగొట్టారు.ఇంగ్లాండ్‌తో జరిగిన 5 టెస్టుల సిరీస్‌లో సిరాజ్ అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడు మాత్రమే కాదు. ఆయన అత్యధికంగా 1113 బంతులు కూడా వేశారు. సిరాజ్‌కు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలిపించడంలో ఆయన ఓవల్ టెస్ట్‌లో వేసిన స్పెల్ నిర్ణయాత్మక పాత్ర పోషించింది. ఆగస్టు నెలలో ఆయన ఆడిన ఏకైక టెస్ట్ అదే, దానివల్లే ఆయనకు ఈ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు లభించింది. కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్ ఓవల్ టెస్ట్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 21.11 సగటుతో మొత్తం 9 వికెట్లు తీసుకున్నారు. ఆయన అద్భుతమైన ప్రదర్శన టీమిండియా ఆ టెస్ట్‌ను గెలవడానికి, సిరీస్‌ను డ్రా చేయడానికి కూడా సహాయపడింది. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో అన్ని టెస్టులు ఆడిన ఏకైక భారత పేసర్ మొహమ్మద్ సిరాజ్ మాత్రమే. ఆగస్టు 2025 కోసం ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అయిన తర్వాత సిరాజ్ మాట్లాడుతూ.. ఈ అవార్డు తనకు చాలా ప్రత్యేకం అని అన్నారు. ఆండర్సన్-టెండూల్కర్ సిరీస్ చాలా జ్ఞాపకాలను మిగిల్చిందని, రెండు జట్ల మధ్య గట్టి పోటీ జరిగిందని చెప్పారు. సిరాజ్ ఇంకా మాట్లాడుతూ.. ఈ అవార్డు తనకెంత ముఖ్యమో తన సపోర్ట్ స్టాఫ్, మిగతా ఆటగాళ్లకు కూడా అంతే ముఖ్యం అని చెప్పారు. ఇది తనపై వారు ఉంచిన నమ్మకానికి దక్కిన విజయం అని తెలిపారు. భారత జెర్సీలో తన లక్ష్యం ఎప్పుడూ తన అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడమే అని అన్నారు.



# ఐసీసీ మ్యాచ్ రిఫరీని టార్గెట్ చేసిన పీసీబీ

ఆసియా కప్ 2025లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్ తర్వాత చోటుచేసుకున్న నో-హ్యాండ్ షేక్ వివాదంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తీవ్రంగా స్పందించింది. మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను ఆసియా కప్ 2025 మ్యాచ్ రిఫరీల ప్యానెల్ నుండి తొలగించాలని డిమాండ్ చేసింది. దుబాయ్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్, పాక్‌ను ఓడించిన తర్వాత భారత ఆటగాళు హ్యాండ్ షేక్ చేయకుండా వెళ్లిపోయారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే విక్టరీ తర్వాత నేరుగా మైదానం నుంచి బయటకు వెళ్లిపోయారు.భారత జట్టుపై ఫిర్యాదు చేసిన పీసీబీ, ఇప్పుడు మ్యాచ్ రిఫరీపై కూడా చర్యలకు దిగింది. "ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్, స్పిరిట్ ఆఫ్ క్రికెట్‌కు సంబంధించిన ఎంసీసీ చట్టాలను ఉల్లంఘించారని ఆరోపిస్తూ మ్యాచ్ రిఫరీపై ఐసీసీకి పీసీబీ ఫిర్యాదు చేసింది. ఆసియా కప్ నుండి మ్యాచ్ రిఫరీని తక్షణమే తొలగించాలని పీసీబీ డిమాండ్ చేసింది" అని పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ క్రిక్‌బజ్ ద్వారా ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. అండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని డిమాండ్ చేయడానికి కారణం, టాస్ సందర్భంగా మ్యాచ్ రిఫరీ పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘాను భారత కెప్టెన్ సూర్యకుమార్‌తో షేక్ హ్యాండ్ చేయవద్దని కోరారని ఆరోపణలు రావడమే. ఈ ప్రవర్తనపై పీసీబీ ఆగ్రహం వ్యక్తం చేసింది. "భారత ఆటగాళ్లు షేక్ హ్యాండ్ చేయకపోవడంపై జట్టు మేనేజర్ నవీద్ చీమా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని భావించారు. దీనికి నిరసనగా మేము మా కెప్టెన్‌ను మ్యాచ్ తర్వాత జరిగే కార్యక్రమానికి పంపించలేదు" అని పీటీఐ నివేదించిన పీసీబీ ప్రకటనలో పేర్కొంది. టాస్ సందర్భంగా పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘా బ్యాటింగ్ ఎంచుకున్న తర్వాత సూర్యకుమార్ అతనితో కరచాలనం చేయలేదు. పాకిస్థాన్ జట్టు షాహీన్ షా అఫ్రిది చివరిలో మెరుపులు మెరిపించిన తర్వాత కేవలం 127/9 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత్ ఏడు వికెట్లు, 25 బంతులు మిగిలి ఉండగానే 128 పరుగుల లక్ష్యాన్ని సులభంగా ఛేదించింది. సూర్య కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడి 37 బంతుల్లో అజేయంగా 47 పరుగులు చేసి, చివరిలో సిక్స్ కొట్టాడు. దీని తర్వాత అతను, దూబే నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోయారు. పాకిస్థాన్ జట్టుతో కరచాలనం చేయలేదు.

# దేశానికి ఎల్లప్పుడూ గర్వకారణంగా ఉండేలా జట్టు కృషి

**భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్**

ఆసియా కప్ 2025లో భాగంగా ఆదివారం దుబాయ్ వేదికగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య క్రికెట్ సమరం జరిగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా పాకిస్థాన్ జట్టు చిత్తుగా ఓడించింది. భారత జట్టు 7 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని తన సొంతం చేసుకుంది. ఈ విజయంతో టీమిండియా పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. టీమిండియా ఆటగాళ్ల ఆట తీరు పట్ల అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. మ్యాచ్ అనంతరం ఓ కొత్త వివాదం మొదలైంది. భారత జట్టు విజయం సాధించిన వెంటనే బ్యాటర్లు సూర్యకుమార్ యాదవ్, శివం దూబే సహా ఏ ఇతర భారత ఆటగాడు కూడా పాకిస్థాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయడానికి ముందుకు రాలేదు. దీంతో పాకిస్థాన్ జట్టు మైదానాన్ని విడిచి వెళ్లిపోయింది. ఈ ఘటనపై భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్ ఓ కీలక ప్రకటన చేశారు.గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ.. ఈ విజయం కేవలం ఒక మ్యాచ్‌లో గెలుపు మాత్రమే కాదని.. దీని వెనుక ఒక ప్రత్యేక కారణం ఉందని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన పహల్గాం దాడిలో అమరులైన వారి కుటుంబాలకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా.. భారత సాయుధ బలగాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్‌కు కృతజ్ఞతలు చెప్పాలనుకున్నామని పేర్కొన్నారు. దేశానికి ఎల్లప్పుడూ గర్వకారణంగా ఉండేలా జట్టు కృషి చేస్తుందని గౌతమ్ గంభీర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలతో భారత ఆటగాళ్లు క్రీడాస్ఫూర్తి కన్నా దేశభక్తికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని స్పష్టమైంది. ఈ విజయం భారత జట్టుకు సూపర్ 4లో స్థానాన్ని దాదాపుగా ఖాయం చేసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే పాకిస్థాన్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి కేవలం 127 పరుగులే చేయగలిగింది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ అత్యుత్తమంగా రాణించి 4 ఓవర్లలో 18 పరుగులు ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. 128 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన టీమిండియా కేవలం 15.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 131 పరుగులు చేసి సునాయాసంగా గెలిచింది.



# మరో క్రేజీ ప్రాజెక్టును ఓకే చేసిన శివగామి

అందానికి అందం, అభినయానికి అభినయం ఉన్న నటీమణుల్లో రమ్యకృష్ణ కూడా ఒకరు. సౌత్ ఎవర్‌గ్రీన్ హీరోయిన్ గా ఆమె అందుకున్న క్రేజ్ అంతా ఇంతా కాదు. 55 ఏళ్ల వయసులో కూడా రమ్యకృష్ణ మరింత అందంగా కనిపిస్తూ, మంచి స్టార్‌డమ్ తో కెరీర్లో ముందుకెళ్తున్నారంటే అది అనుకున్నంత చిన్న విషయమేమీ కాదు. మామూలుగా హీరోయిన్లకు ఇండస్ట్రీలో ఎక్కువ కెరీర్ ఉండదంటుంటారు. కానీ రమ్యకృష్ణ దాన్ని తప్పని నిరూపించారు. నిరూపిస్తూనే వస్తున్నారు. బాహుబలితో మరింత పాపులర్ బాహుబలి తర్వాత రమ్యకృష్ణ మరింత పాపులర్ అయ్యారు. ఇప్పటికీ ఒక్కో సినిమాకు రూ.3-4 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటూ తన మార్కెట్ ను పెంచుకుంటూ వెళ్తున్నారు. తన మార్కెట్, క్రేజ్ ను దృష్టిలో పెట్టుకుని రమ్యకృష్ణ చాలా సెలెక్టివ్ గా సినిమాను ఎంచుకుంటూ వస్తుండగా, ఇప్పుడు ఆమె మరో క్రేజీ ప్రాజెక్టును ఓకే చేసినట్టు కన్ఫర్మ్ అయింది. దుల్కర్- పూజా హెగ్డే జోడీగా సినిమా రీసెంట్ గా కొత్త లోక సినిమాతో నిర్మాతగా బ్లాక్‌బస్టర్ ను అందుకున్న మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ తో దసరా, ది ప్యారడైజ్ నిర్మాతలు సినిమాస్ ఇటీవలే ఓ తెలుగు సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఆ సినిమాలో దుల్కర్ కు జోడీగా బుట్టబొమ్మ పూజా హెగ్డేను ఎంపిక చేసి, ఆ విషయాన్ని కూడా అధికారికంగా ప్రకటించారు. దుల్కర్ సల్మాన్ కెరీర్లో 41వ సినిమాగా తెరకెక్కనున్న ఈ సినిమాకు ఇప్పటికే మంచి హైప్ ఏర్పడగా ఈ సినిమా నుంచి మేకర్స్ మరో అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. ఈ సినిమాలో ప్రముఖ నటి రమ్యకృష్ణ కూడా నటించనున్నారని తెలుపుతూ ఇవాళ ఆమె బర్త్ డే సందర్భంగా మేకర్స్ ఆ విషయాన్ని అనౌన్స్ చేస్తూ ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మరి ఈ సినిమాలో రమ్యకృష్ణ ఎలాంటి పాత్రలో నటించనున్నారనే విషయాలను మేకర్స్ త్వరలోనే అనౌన్స్ చేయనున్నారు. రవి నేలకుడిటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు జీవి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు.



## హ్యాకర్ల వలలో స్టార్ హీరో ఉపేంద్ర..
# డెలివరీ పేరుతో ఫోన్లు హ్యాక్!





ప్రముఖ కన్నడ నటుడు, రియల్ స్టార్ ఉపేంద్ర, ఆయన భార్య ప్రియాంక సైబర్ నేరగాళ్ల బారిన పడ్డారు. డెలివరీ పేరుతో ఫోన్ చేసిన కేటుగాళ్లు, వారిద్దరి మొబైల్ ఫోన్లను హ్యాక్ చేశారు. ఈ షాకింగ్ విషయాన్ని స్వయంగా ఉపేంద్రే సోషల్ మీడియా ద్వారా వెల్లడించి, తమ అభిమానులను, ప్రజలను అప్రమత్తం చేశారు.వివరాల్లోకి వెళితే, ఉపేంద్ర భార్య ప్రియాంకకు ఒక అపరిచిత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. ఆమె ఆర్డర్ చేసిన వస్తువు డెలివరీ కోసం కాల్ చేస్తున్నట్లు నమ్మబలికాడు. డెలివరీ ప్రక్రియ పూర్తి కావాలంటే కొన్ని హ్యాష్‌ట్యాగ్‌లు, నంబర్లను ఫోన్‌లో ఎంటర్ చేయాలని సూచించాడు. అది నిజమని నమ్మిన ఆమె, అవతలి వ్యక్తి చెప్పినట్లే చేయడంతో ఫోన్ హ్యాకింగ్‌కు గురైందని ఉపేంద్ర తెలిపారు. ఆ తర్వాత కొద్దిసేపటికే తన ఫోన్ కూడా హ్యాక్ అయిందని ఆయన వివరించారు.ఈ ఘటనపై ఆయన ఎక్స్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేశారు. "నా భార్య ఫోన్, ఆ తర్వాత నా ఫోన్ హ్యాక్ అయ్యాయి. మా ఫోన్ నంబర్ల నుంచి గానీ, సోషల్ మీడియా ఖాతాల నుంచి గానీ ఎవరైనా మిమ్మల్ని డబ్బులు అడిగితే దయచేసి స్పందించవద్దు. అలాంటి మెసేజ్‌లు లేదా కాల్స్ వస్తే ఏమాత్రం డబ్బు పంపొద్దు" అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ మోసంపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సెలబ్రిటీలకే ఇలాంటి పరిస్థితి ఎదురవడంతో, సామాన్య ప్రజలు ఆన్‌లైన్ మోసాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని ఈ ఘటన గుర్తుచేస్తోంది.

## పవన్ కల్యాణ్ 'ఓజీ' నుంచి
# 'గన్స్ అండ్ రోజెస్'...
## దద్దరిల్లిపోయే మ్యూజిక్ మస్తీ!







పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఓజీ' నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'గన్స్ అండ్ రోజెస్' పాట సోమవారం విడుదలైంది. పాట విడుదలైన క్షణం నుంచే సోషల్ మీడియాలో ప్రభంజనం సృష్టిస్తూ, యూట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతోంది. పవన్ కల్యాణ్ స్టైల్, తమన్ అందించిన పవర్‌ఫుల్ సంగీతానికి అభిమానులు ఫిదా అవుతున్నారు.ఇప్పటికే విడుదలైన 'హంగ్రీ చీతా' గ్లింప్స్‌లో చిన్న బిట్‌గా వినిపించి అంచనాలను ఆకాశానికి చేర్చిన ఈ పాట, ఇప్పుడు పూర్తి స్థాయిలో శ్రోతలను ఉర్రూతలూగిస్తోంది. సంగీత దర్శకుడు తమన్ తనదైన బీట్స్‌తో అదరగొట్టగా, హర్ష రాసిన సాహిత్యం పాటకు మరింత బలాన్నిచ్చింది. "ఈ పాటకు అడిక్ట్ అవ్వడం ఖాయం" అని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేసింది.ఈ పాటతో సినిమాపై అంచనాలు మరింత పెరగ్గా, ప్రమోషన్ల వేగాన్ని పెంచేందుకు మేకర్స్ సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఈ నెల 18న 'ఓజీ' థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ట్రైలర్‌లో పవన్ కల్యాణ్ సరికొత్త మేనరిజమ్స్, డైలాగ్ డెలివరీ చూడొచ్చని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. సుకుమార్ రెడ్డి దర్శకత్వంలో, ఎమ్. వెంకటేశ్వర రెడ్డి ప్రొడక్షన్‌లో డి. శివప్రసాద్ రెడ్డి బ్యానర్‌పై ఈ చిత్రం తెరకెక్కుతోంది. సెప్టెంబర్ 25న 'ఓజీ' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.



# రెండో బిడ్డ పుట్టాక గందరగోళంలో పడిపోయా
## : ఇలియానా ఎమోషనల్

ఒకప్పుడు తెలుగు తెరపై అగ్ర కథానాయికగా వెలిగిన గోవా బ్యూటీ ఇలియానా ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్నారు. గతేడాది మైఖేల్ డోలన్‌ను వివాహం చేసుకున్న ఆమె, ఇద్దరు పిల్లలకు తల్లి అయ్యారు. అయితే, రెండో బిడ్డకు జన్మనిచ్చిన సమయంలో తాను ఎదుర్కొన్న మానసిక సవాళ్ల గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ అనుభవం తాను ఊహించిన దానికంటే చాలా కష్టంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

తొలి బిడ్డ కోవా ఫీనిక్స్ డోలన్ పుట్టినప్పుడు అంతా కొత్తగా, సాఫీగా అనిపించిందని ఇలియానా తెలిపారు. "ఒంటరి మహిళ జీవితం నుంచి ఒక్కసారిగా తల్లిగా మారిపోయాను. ఆ మార్పును అంగీకరించి, బిడ్డ ఆలనాపాలనపై దృష్టి పెట్టాను" అని ఆమె వివరించారు. కానీ, రెండో బిడ్డ కీను రాఫే డోలన్ పుట్టిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయిందని ఆమె వెల్లడించారు. ఆ సమయంలో తీవ్రమైన మానసిక గందరగోళానికి గురైనట్లు ఇలియానా చెప్పుకొచ్చారు.ప్రస్తుతం విదేశాల్లో నివసిస్తున్న తనకు స్నేహితులెవరూ అందుబాటులో లేకపోవడంతో ఆ సమయంలో చాలా ఒంటరిగా అనిపించిందని ఇలియానా ఆవేదన వ్యక్తం చేశారు. "ఎలాంటి మద్దతు లేకుండా ఒంటరిగా ఉండటం ఒక సవాల్‌గా మారింది. ముంబైని, అక్కడి నా స్నేహితులు అందించిన మానసిక స్థైర్యాన్ని చాలా మిస్ అవుతున్నాను" అని ఆమె అన్నారు.ఇక కెరీర్ విషయానికొస్తే, 2024లో విడుదలైన 'దో ఔర్ దో ప్యార్' అనే హిందీ చిత్రంలో ఆమె చివరిసారిగా కనిపించారు. ఆ తర్వాత మరే కొత్త ప్రాజెక్టుకు అంగీకరించలేదు. ప్రస్తుతం తన పూర్తి సమయాన్ని పిల్లల పెంపకానికే కేటాయిస్తున్నానని, వారు కొంచెం పెద్దయ్యాక తిరిగి కెరీర్‌పై దృష్టి సారిస్తానని ఇలియానా స్పష్టం చేశారు. మాతృత్వంలో లభించే ఆనందం మరెక్కడా దొరకదని, తన కుటుంబంతో గడిపే ప్రతి క్షణం ఎంతో ప్రత్యేకమైనదని ఆమె పేర్కొన్నారు.

# ఒక ఫ్లాప్‌కే అలా దిగజారాలా?
## : దర్శకుడు మారుతి సంచలన వ్యాఖ్యలు



ప్రముఖ దర్శకుడు మారుతి చేసిన కొన్ని వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఒక సినిమా ఫ్లాప్ అయితే కొందరు దర్శకులు చేస్తున్న పనుల పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా ఆడకపోతే చెప్పుతో కొట్టుకోవడం, సినిమాలు మానేస్తానని ప్రకటించడం వంటి పిచ్చి పనులతో ఎందుకు ఇంతలా దిగజారాలని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి చర్యలు బాధ కలిగిస్తున్నాయని అన్నారు.అంకిత్ కొయ్య, నీలఖి జంటగా నటించిన 'బ్యూటీ' చిత్రం ప్రీ-రిలీజ్ వేడుకకు మారుతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవలి ఒక సంఘటనను పరోక్షంగా ప్రస్తావించారు. "ఒక దర్శకుడు తీసిన 'త్రిబాణదారి బార్బరిక్' సినిమా ఆడలేదని చెప్పుతో కొట్టుకున్నాడు. ఆ టైటిల్ ఎవరికీ అర్థం కాదని చెప్పినా వినలేదు. ఆయనేదో ట్రాన్స్‌లో, దేవుడిననే ఫీలింగ్‌లో ఉన్నాడు. ఆయన నమ్మకాన్ని కాదనలేకపోయా. కానీ సినిమా ఫ్లాప్ అయిందని అలా చేయడం చూసి చాలా బాధేసింది" అని మారుతి తన ఆవేదనను పంచుకున్నారు.కళాకారులను తయారుచేసే వాళ్లు ఇలాంటి పనులు చేయకూడదని ఆయన హితవు పలికారు. ప్రేక్షకులు థియేటర్లకు రావాలని కొందరు వింతగా ప్రవర్తిస్తున్నారని, బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. "ఒక సినిమా ఆడకపోతే మరో సినిమా ఆడుతుంది. అంతేకానీ ఇంతగా దిగజారాలా?" అని ఆయన ప్రశ్నించారు.ఈ క్రమంలో తన కెరీర్‌పై వస్తున్న విమర్శలపైనా మారుతి స్పందించారు. "నన్ను చాలామంది బూతు డైరెక్టర్ అంటుంటారు. నేను రాసినన్ని మీనింగ్ ఫుల్ డైలాగ్స్ ఎవరూ రాయలేరు. కానీ కుటుంబాలు సినిమాకు రావాలనే ఉద్దేశంతో అలాంటివి రాయడం లేదు. ఇప్పుడు అదే బూతు డైరెక్టర్ 400 కోట్ల రూపాయల బడ్జెట్‌తో ప్రభాస్‌తో 'ది రాజాసాబ్' సినిమా తీస్తున్నాడు. నా ఎదుగుదల చూడండి. ఒక ఫ్లాప్ తర్వాత ప్రభాస్ లాంటి పాన్ ఇండియా హీరో పిలిచి మరీ అవకాశం ఇచ్చారంటే ఊరికే కాదు. ఆయన మనసులో నేనున్నాను" అంటూ తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం మారుతి చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ధనుష్ 'ఇడ్లీ కొట్టు'



కుబేర'తో బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని అందుకున్న నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ 'ఇడ్లీ కొట్టు' సినిమాతో అలరించబోతున్నారు. ధనుష్ హీరో, డైరెక్టర్‌గా చేస్తున్న ఈ చిత్రాన్ని డాన్ పిక్చర్స్, వండర్‌బార్ ఫిలమ్స్ బ్యానర్స్‌పై ఆకాష్ బాస్కరన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. డైరెక్టర్‌గా ధనుష్‌కి ఇది నాలుగో మూవీ. ఈ చిత్రం తెలుగు, తమిళ్‌లో ఒకేసారి అక్టోబర్ 1న రిలీజ్ కానుంది. చాలామంది ఈ సినిమా తెలుగు రైట్స్ కోసం పోటీ పడ్డారు. ఫైనల్‌గా ధనుష్ కెరీర్‌లోనే భారీ మొత్తానికి శ్రీ వేదక్షర మూవీస్ తెలుగు రైట్స్‌ని దక్కించుకుంది.శ్రీ వేదక్షర మూవీస్ బ్యానర్ ద్వారా నిర్మాత రామారావు చింతపల్లి తెలుగులో ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. నిర్మాత రామారావు చింతపల్లి మాట్లాడుతూ.. 'ఈ సినిమాని అక్టోబర్ 1న ధనుష్ కెరీర్‌లోనే ఎక్కువ థియేటర్స్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాము. ఈ సినిమా తెలుగు రైట్స్ మాకు ఇచ్చినందుకు ధనుష్‌కి, టీంకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము' అని అన్నారు. నిత్యా మీనన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో అరుణ్ విజయ్, షాలిని పాండే, సత్యరాజ్, రాజ్‌కిరణ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613